THE ANDHRA PATRIKA - MADRAS.

6 పేజీలు వెల 1 అణా. హోలీ 0-1 2

సిద్ధేశ్వరం, నందికొండ ప్రాజెక్టులను తక్షణం నిర్మించాలి—కడప ప్రజల విజ్ఞప్తి
—2 వ పేజీ

ఆంధ్రపత్రిక

318434

హైదరాబాద్‌లో ఆహారపరిస్థితి సంతృప్తికరంగా వున్నట్లు మంత్రి ప్రకటన
—6 వ పేజీ

Regd. No. M 1118 సంపుటం 39 సంచిక 275 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. మంగళవారము 6-1-1953

ఆంధ్రరాష్ట్రనిర్మాణవిషయమై న్యాయమూర్తి పరిశీలించేఅంశాలు

అమ్మకం పన్నుపై రాజీకి సౌరాష్ట్రప్రభుత్వ సంసిద్ధత

ప్రజలు శాసనధిక్కార ధోరణి మాని సమాలోచనలకు రావాలని హోంమంత్రి విజ్ఞప్తి

అహమ్మదాబాదు, జనవరి 4 శాసనోల్లంఘన ప్రమేయానికి పోకుండా, అమ్మకంపన్నుపట్ల ప్రతికూలాందోళన ఉపసంహరించే ఉట్టయితే అమ్మకంపన్ను నిరోధక పరిషత్తుతో రాజీ సంప్రతింపులు జరపడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని సౌరాష్ట్ర హోంమంత్రి రసిక్‌లాల్ పరీఖ్ గారు ఇవాళ ఇక్కడ చెప్పారు

"ఈ పన్ను మూలంగా వర్తకుల కేవైనా ఇబ్బందులు అనుభవానికివచ్చే మాటయితే వానిని ఉదారదృష్టితో చూస్తామని చెప్పాము. దీనికి న్యాయబద్ధమైన ప్రత్యామ్నాయ పద్ధతిని ఎవరైనా సూచిస్తే ఆ ప్రకారం జరపడానికిగూడ మేము సిద్ధంగా ఉన్నాము మా మట్టుకు మాకు అట్టి ప్రత్యామ్నాయ మేదీ పొడగట్టలేదు పొడగట్టవుంటే అసలు ఈఅమ్మకం పన్నుకు దిగవుండకపోదును" అని ఆయన అన్నారు.

న్యాయబద్ధాలను ధిక్కరించే ఆందోళన మానుకొని, ప్రభుత్వంవారు కోరినట్లు రాజీసంప్రతింపులకు రమ్మని తంచబలిపించిగా గుజరాతు ప్రదేశ్ కాంగ్రెసువారు సౌరాష్ట్ర వర్తకులకు నేడొక విజ్ఞప్తి చేశారు. ఆ సమావేశానికి బొంబాయి ముఖ్యమంత్రి మొరార్జీ దేశాయిగారూ, సౌరాష్ట్ర హోంమంత్రి పరీఖ్‌గారూ, ఖండూభాయిదేశాయిగారూ హాజరైనారు సౌరాష్ట్రంలోని అమ్మకం పన్ను జేకంలోకల్లా అతివిశాదంబరమైందనీ, భారాలు మితిమీరినదనీ సభవారు తమ తీర్మానంలో తెలియజేశారు ప్రత్యామ్నాయ మేదైనా సూచిస్తే అలాగ చేయడానికి సౌరాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధత తెలుపుతూనే ఉన్నది కాబట్టి, యీ స్థితిలో దురుసు చర్యలకు దిగడం ప్రజాహితం యొక్క క్షేమ గమనానికి మంచిది కాదని వారు ఆ తీర్మానంలో స్పష్టం చేశారు

ప్రత్యామ్నాయ పద్ధతి ఒకటి కనిపెట్టడానికి ఒక నిపుణుల సంఘం ఏర్పడుతుందనీ, వారు తమ నివేదిక పంపేవరకూ ఈ అమ్మకం పన్ను అమలును వాయిదా వేయవలసనీ పరిషత్తు వారు ప్రభుత్వానికి కేడొక విన్నపం చేశారు తమ ఆందోళన సందర్భంలో ఇంతవరకూ అరెస్టయిన వారినందరినీ విడుదల చేయించ వలసిందిగానూ, ఇది వరకూ జరిగినట్టి అవకతవక చర్యలు ఈ ఆందోళనపట్ల మరి జరగవని హామీ యివ్వవలసిందిగానూ కూడా వారు కోరారు. రాజీ సంప్రతింపులకు అనుకూలమైన వాతావరణం కల్పించనుని ఆశిస్తున్నారు. ఈ ఆందోళన మూలంగా ప్రభుత్వాన్ని కూలద్రోయ వలెనని గాని, రాష్ట్రంలో సంక్షోభం కలిగించవలెనని గాని తాము ఏ మత రాయూ ఉద్దేశించలేదని తెలుపుకొన్నారు.

రాజకోట, జనవరి 4 ఈ అమ్మకం పన్ను ప్రతిఘటనోద్యమంలో తొట్టతొలిపాలిగా ఇవాళ 10 మంది మహిళలు చేరి, నిషిద్ధమైన పెర్మిట్‌రియట్ ప్రాంతానికివెళ్లి, అరెస్టుచేయమని బలవంతపెట్టారు. జిల్లా మేజస్ట్రేటు ఎంతో చెప్పిచూచారు వల్లగా ఇండ్లవెళ్లి పొమ్మని కాని వారు వినలేదు అందు మీదట ఆయన వారిని సాంకేతికంగా అరెస్టుచేసినట్లు చెప్పి, మొదటి తరగతి మేజస్ట్రేటుఎదుట హాజరుపరచారి పై తెలిపినట్లు ఉపసంహరించుకొనదలచినటు కోర్టువారికి తెలియజేశారు కోర్టువారు వారిని విడుదలచేసి, ఇండ్లకు వెళ్లిపొమ్మన్నారు.

రాష్ట్రపతి ఆరోగ్యం

కలకత్తా, జనవరి 4: రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ క్రమంగా కోలుకొంటున్నారు నేడు వారి ఉపకులపతి జార్జిల్ కి వచ్చింది డాక్టర్ బి సి రాయ్ వారిని ఉదయం చూశారు.

ఈజిప్టులో నజీబ్ అమలుచేసే సంస్కరణలు

సోషలిస్టు నాయకుని ప్రశంస

బొంబాయి, జనవరి 4: సోషలిస్టులు ఇన్నాళ్లుగా కోరుతున్న సంస్కరణలనే జనరల్ నజీబ్ ప్రవేశపెడుతున్నారనీ, కనుక తాము ఈజిప్టు ప్రస్తుత ప్రభుత్వానికి ప్రతికూలురు కారనీ ఆ దేశపు సోషలిస్టు నాయకుడు అహమ్మద్ హుస్సేన్ అన్నారు.

అహమ్మద్ హుస్సేన్ రంగూన్‌లో జరిగిన ఆసియా సోషలిస్టు మహాసభకు వెడుతూ ఇక్కడ కొంతసేపు ఆగారు మా పార్టీ ఈజిప్టుప్రజల ఆశయాదర్శాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది ప్రస్తుతి విప్లవానికి విఘ్నం కలగకుండా ఇతర పార్టీలతోపాటు మా పార్టీకూడా రాజకీయ కార్యకలాపాలను ప్రస్తుతానికి కట్టిపెట్టింది సైనిక తిరుగుబాటు రాకపోయినట్లయితే మా పార్టీ ఈ సరికి మన్ను పరలోకానికి పంపించేవారే గత జనవరిలో కైరోలో జరిగిన అల్లర్ల సందర్భంలో ఘర్షణ అరెస్టు చేయించినవారిలో హుస్సేన్ ఒకరు. సూడాన్ విషయంలో బ్రిటిష్ వారి జోక్యం తొలగితే ఆ ప్రాంతీయులు మాతో సమైకమై పోతారు అని హుస్సేన్ అన్నారు

వ్యక్తులు, వర్గాలు, పార్టీలు, సంస్థలు ఇచ్చే విజ్ఞప్తుల స్వీకారం: వాదనల సేకరణ

భారతప్రభుత్వహామీ ఖప్రకటన: జనవరి 31 కే నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, జనవరి 5 "ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించాలన్న భారత ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు జరపటంలో ఎదుర్కొవలసివున్న ఆర్థికాదిక సమస్యలను, ముఖ్యంగా మద్రాసు నగరాన్ని ఆంధ్రరాష్ట్రంలో చేర్చని కారణంచేత ఏర్పడగల ఆయా చిక్కులను, గూర్చి విచారించి నివేదిక తయారు చేయడానికి ప్రధాన న్యాయమూర్తి శ్రీ వాంఛూ గారు బయలుదేరనున్నారు," అని రాష్ట్ర నిర్మాణం సందర్భంలో న్యాయమూర్తి శ్రీనాథ్ వాంఛూ విచారించవలసి అంశాలేమిటో నిర్దేశిస్తూ భారత ప్రభుత్వం హోంశాఖ ఈ వేళ ఒక ప్రకటన చేసింది

ఈ ప్రకటనలో ఇంకా ఈవిధంగా వున్నది

ఆయా సమస్యలను విచారించే సందర్భంలో, ఆయన తాను అవసరమనుకున్న వ్యక్తులవద్దనుంచి, వర్గాలవద్దనుంచి, సంస్థల లేదా పార్టీలవద్దనుంచి నివేదికలను స్వీకరిస్తారు అదికాక ఆయా ప్రతినిధులు ముఖాముఖిగా తమకు ఏవైనా విన్నపాలు చేయదలచుకొన్నట్లయితే, అట్టి విన్నపాలను కూడా ఆయన చెవి ఒగ్గివింటారు శ్రీ వాంఛూగారు తమ ఈ విచారణ సందర్భంలో అవసరమైతే తెలుగు జిల్లాలలో పర్యటన కూడా జరపవచ్చు. శ్రీ వాంఛూగారు ప్రభుత్వానికి తమ నివేదికను 1953 జనవరి 31 వ తేదీలోగా సమర్పిస్తారు

డిసెంబరు 19 ప్రకటన

ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించాలనీ ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు, ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ డిసెంబరు 19 వ తేదీన పార్లమెంటులో ప్రకటించి వున్నారు ఆ సందర్భంలో ఆయన చేసిన ప్రకటన పాఠం ఇది -

"డిసెంబరు 19-వ తేదీన సేట్స్ కౌన్సిలులో నేను చేసిన ప్రకటనను పురస్కరించుకొని, ఆ ప్రకటనలో సూచించిన ప్రకారంగా, మద్రాసు మినహా నిర్వివాదగ్రాంతాలతో ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించడానికి భారత ప్రభుత్వం యిప్పుడు నిశ్చయించింది రాజ్యాంగంలోని 3-వ మాత్రంప్రకారం ఆంధ్రరాష్ట్రానిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంఉద్దేశిస్తున్నది ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించాలనే నిర్ణయాన్ని అమలుజరపడంలో ఎదుర్కొవలసివున్న ఆర్థికాది సమస్యలనుగూర్చి విచారణజరిపి నివేదిక తయారుచేసేనిమిత్తం ప్రభుత్వం గాజాస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె ఎన్ వాంఛూగారిని నియమిస్తున్నది న్యాయమూర్తి వాంఛూ ప్రభుత్వానికి తమనివేదికను 1953 జనవరిమాసాంతంలోగా సమర్పిస్తారు

ఆ నివేదిక అందినతర్వాత ప్రభుత్వం అవసరమైన యితరచర్యలు తీసుకుంటుంది మాతృరాష్ట్రాన్ని నిర్మించే విషయంలో ఎంతమాత్రం జాప్యం పనికిరాదని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. వివిధప్రజల సహకారంతో మాతృరాష్ట్రం త్వరలోఅవతరించగలదని ప్రభుత్వం ఆశిస్తున్నది"

ప్రధాన న్యాయమూర్తి వాంఛూ ఈ సాయంత్రం న్యూఢిల్లీలో గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి మద్రాసుకు 7 తేదీన చేరుకుంటారు.

శ్రీ వెంకటేశ్వరన్ ప్రకటన

మద్రాసు, జనవరి 5: "క్రిందటి సారి మా విభజనసంఘం చేసిన పనిని ఈసారి న్యాయమూర్తి వాంఛూగారు చేపట్టు న్నారు వారు విచారించే హక్కులనుగూర్చి వచ్చినతర్వాత పత్రికా ప్రతినిధులతో తెలుపగలరు. తమ నివారణము గిరాకొన్ని ప్రాంతాలనుగూడా చూడగలరు" అని మద్రాసు ప్రభుత్వ విధి జనసంఘం ఉద్యోగి ఎస్ వెంకటేశ్వరన్ గారు నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు

"రాంజేల్ క్రితం విధి జనసంఘం కార్యకలాపం జరిగినప్పటికీ ఇప్పటికీ రాష్ట్ర ఆర్థికస్థితి మారింది అందువల్ల ఆ పరిస్థితిపంతియూ వారు కనుక్కోగలరు అందుకు తెల్కులను సేకరించడం కూడా" అని వెంకటేశ్వరన్ గారు అన్నారు

తమపని ప్రజలకు, ప్రభుత్వానికి, వాంఛూగారికి సమాచార సేకరణకోద్యోగి అవసరమవ్వవనీ, వాంఛూగారి దర్శనం కోరుతూనూ, ఇతర విజ్ఞప్తులు అప్పుడే అవేశం తమకు చేరినవనీ, వాటన్నిటినీ వారు రావడంతోటే అందజేయగలమనీ వెంకటేశ్వరన్ గారు అన్నారు

వాంఛూగారు విచారణ కార్యక్రమం వారు వస్తేగాని తెలియదనీ, పారి కార్యస్థానం సెక్రటేరియట్ కౌన్సిలుహాల్లో జరుగుతుందనీ కూడ సభ కార్యదర్శి గది పనిచేసే వేళ ఉన్నిగాను, ఇతర సమయంలో వారిబస ప్రభుత్వ అతిథిగృహంలోనూ ఉంటుందనీ వెంకటేశ్వరన్ గారు చెప్పారు వాంఛూగారు ఇవాళ బయలుదేరి ఉంటారనీ, వారు వస్తున్నారనీ ఒకటేక్ శేఖ కేంద్ర హోంశాఖనుంచి వచ్చినదని, అన్నారు

మద్రాసు ప్రభుత్వం గూడా ఏమైనా విజ్ఞప్తిపంటిది సిద్ధిస్తుందా అనగా ఇస్తే ఇవ్వవచ్చునని వారు అన్నారు. కేంద్రము, చర్య తీసుకోకముందు సహజంగా రాష్ట్రాన్ని సంప్రదించడం సంప్రదాయమని అన్నారు

రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రకటన

మదరాసు, జనవరి 5: ఆంధ్రరాష్ట్ర నిర్మాణం సందర్భమున న్యాయమూర్తి వాంఛూకు అవసరమైనసహాయం ఇవ్వబడుతుందని చీఫ్ సెక్రటరీ శ్రీ కె రామని మీనన్ ఇవ్వాళ పత్రికా ప్రతినిధులకు చెప్పారు ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు సంబంధించి ఈ ప్రభుత్వమువద్దనున్న రికార్డులు దాదాపు అన్నీ కేంద్రప్రభుత్వముచారివద్దకూడా వున్నాయి వారిని వాంఛూ చూచే వుంటారు అని గాక ఇంకా ఏమి అవసరమైతే అది వారికి అందుబాటుచేయగలము అని కూడ చీఫ్ సెక్రటరీ అన్నారు

న్యాయమూర్తి వాంఛూ ఎప్పుడు వచ్చేదీ, ఏమి విచారించేదీ ఇంకా

(3-వ పేజీ చూడుడు)

పర్షియా శాసనసభ మజ్లీస్‌లో గందరగోళం: ప్రధాని మొసాదిక్ కొత్తప్రతిపాదనవల్ల విషమస్థితి

టెహరాన్, జనవరి 4

పార్లమెంటు తనకు లోగడ ప్రతిపాదించి వున్న ప్రత్యేకాధికారాలను వినియోగించుకొని ప్రధానమంత్రి డా॥ మొసాదిక్ ప్రస్తుతపు మజ్లీస్‌ను రద్దుచేయడం నిమిత్తమై ఎట్టి శాసనాన్నికాని జారీచేయగూడదని హెచ్చరికచేస్తూ, 15 మంది పార్లమెంటు సభ్యులు మజ్లీస్‌లో ఈ వేళ తీర్మానాన్ని ప్రతిపాదించగా అది తీవ్రమైన వాదోపవాదాలకు దారితీసి పెద్ద గలభా జరిగింది

కొంతమంది సభ్యులు సమావేశం నుంచి నిష్క్రమించినందువల్ల కోరం చాలక తీర్మానంమీద వోటింగు జరపడానికి వీలులేకపోయింది మజ్లీస్ సంఖ్యాబలాన్ని 136 నుంచి 172 కు పెంచుతూ మొసాదిక్ ఒక కొత్త శాసనాన్ని ప్రతిపాదించటంతో ఈ విషమస్థితి ఏర్పడింది మొసాదిక్ కొత్త ప్రతిపాదనవల్ల మజ్లీస్ రద్దు అయిపోయే పరిస్థితి ఏర్పడుతుందని ప్రతికూల పక్షసభ్యులు ఆందోళన పడుతున్నారు అటి ఎర్పడ సాధ్యాన్ని నివారించడానికి పై తీర్మానం ఉద్దేశించ బడింది.

పార్లమెంటులో ఏర్పడిన విషమ పరిస్థితిని గురించి మంత్రివర్గం వేటి రాత్రి 3 గంటలసేపు చర్చజరిపింది

తెవిధానాలను బలపరచవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ మొసాదిక్ రేపు ఉదయం రేడియోలో ఉపన్యసించదలచిన సందేశాన్ని తెలుస్తున్నది మజ్లీస్‌లో ఈ వేళ ఈ గలభా జరగడానికి పూర్వం ఆర్థిక శాఖామంత్రి కాజెమీ వచ్చే ఆర్థిక సంవత్సరపు బడ్జెట్టు సభ్యుల ముందు వుంచారు ర్ ఏళ్లకు మళ్లీ ఇరాన్ ప్రభుత్వం బడ్జెటులో ఆయ వ్యయాలను సరిపుచ్చటం అనే మహాత్కార్యాన్ని సాధించగల్గింది చెలిగ్రాఫ్ రేట్లు పోస్టల్ రేట్లు రెట్టింపు చేయ బడినై రేడియో లైసెన్సు మీద కార్లమీద కొత్తపన్నులు విధించబడినై ఒకవంక ఆదాయాన్ని ఈ విధంగా పెంచటంతోపాటు పరిపాలనా వ్యయంకూడా కొంత తగ్గించబడింది ముఖ్యంగా ఉన్నతోద్యోగుల ఆలవెన్సులు జీతాలు తగ్గించి వేయబడినై అదనపు ఆదాయం లభించే పక్షంలో అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం 2500 మిలియన్ల రియాలులు వెచ్చించబడతై కాని ఆ అదనపు ఆదాయం వచ్చే మార్గం ఏమిటో మాత్రం బడ్జెటులో సూచించబడలేదు అట్టి ఆదాయం పెట్రోలు అమ్మకం ద్వారా తప్ప మరి ఏ విధంగాను లభించే పూచీకాశం కనిపించదు అభివృద్ధి కార్యక్రమం నిర్వహణకు కేటాయించిన మొత్తాన్ని కూడా లెక్కలోకి తీసుకున్నట్లయితే బడ్జెటు లోటుబడ్జెటే అవుతుంది

కమ్యూనిస్టులకు(మతసంస్థల అనుయాయులకు మధ్య సంఘర్షణ

టియోన్నా శాంతి సమావేశంనుంచి తిరిగివచ్చిన ఆయతుల్లా బోరైకు స్వాగతం యివ్వడానికి పోగైన కమ్యూనిస్టులకూ మతసంస్థల అనుయాయులకూ మధ్య కోమ్‌లో ఈ వేళ తీవ్రమైన సంఘర్షణలు జరిగాయి అనేకమంది ప్రజలకు గాయాలైనట్లూ దుకాణాలు లూటీ చేయబడినట్లూ తెలుస్తున్నది ఆయతుల్లాను కోమ్ నుంచి 48 గంటల్లోపల బహిష్కరించవలసిందని స్థానికప్రజలు గవర్నర్ను ఒత్తిడి చేస్తున్నారు.

పంచవర్షప్రణాళికలో ఆరోగ్యసదుపాయాలకు అతిస్వల్పద్రవ్యం

రాజకుమారి అమృతకౌరు ఆశాభంగం

కలకత్తా, జనవరి 4 'పంచవర్ష ప్రణాళికలో ఆరోగ్య పగుపాయాలకు బహు స్వల్పద్రవ్యం కేటాయించినందుకు నాకు ఆశాభంగం కలిగింది' అని భారతప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌరు నేడు యిక్కడ ప్రకటించింది

చిత్తరంజన్ వ్రణ చికిత్సాలయ వైద్యులఎదిలో ప్రసంగిస్తూ మంత్రిణి ఇలా అన్నది 'ఉత్పత్తి హెచ్చిస్తేనే గాని మన ఆర్థిక దుస్థితి తొలగదని సర్వత్ర అంగీకరించబడుతున్నది ఉత్పత్తి హెచ్చాలంటే మన కార్మికులు ఆరోగ్యంగా వుండాలి ఆరోగ్య సదుపాయాల విస్తరణకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లలోను, రాష్ట్రీయ ప్రభుత్వ బడ్జెట్లలోను తగినంత ద్రవ్యం కేటాయించకపోవడం శోచనీయము ఆరోగ్య సదుపాయాల విస్తరణ అనే కార్యక్రమానికి ఎక్కువ ద్రవ్యం యివ్వడం తనకు సమ్మతమేఅయినా యివ్వడానికి తగినంతద్రవ్యం లేనందుకు ఆర్థికశాఖామంత్రి శ్రీ దేశ్‌ముఖ్ చింతించారు ఎప్పటికీ అతిముఖ్యమైన యీ పదుపాయాలకు ఎలాగైనా ద్రవ్యంచూడాల్సి వున్నది వైద్యులు కోరులేని వారు నేను ఒంటరిగా పోరాడుతున్నాను"

మానవకోటి కంతటికీ సేవచేస్తున్న ఈచికిత్సాలయానికి తనచేతనైన సహాయంతా చేస్తానని శ్రీమతి అమృతకౌరు వాగ్దానం చేసింది

ఆసుపత్రి ప్రధానాధికారి డా॥ సుబోధమిశ్రా ప్రసంగిస్తూ ఆసుపత్రిలో చికిత్సపొందడానికి భారతదేశమంతటినుండీ బర్మాతూ పాకిస్తాన్లనుండికూడా రోగులు వస్తున్నారని ద్రవ్యాభావంవల్ల 100 పడకలకంటే ఎక్కువ యేర్పాటు చేయజాలక పోతున్నారని 150 పడకలను యేర్పాటు చేయడానికి అవకాశం వున్నదని అన్నారు. ఆసుపత్రిలో పరిశోధనలు సుఖజీవనం కల్పించాలని ఆయన అన్నారు

కలకత్తా మందులవ్యాపారి ఒకడు ఆసుపత్రికిగాను ర్ వేల రూపాయలు విరాళమిచ్చాడని మంత్రిణి సభలో ప్రకటించింది.

నల్గొండ జిల్లాలో 900 పాఠశాలలు

మార్కాపేట జనవరి 2: నల్గొండజిల్లాలో విద్యావిధానాభివృద్ధినిగూర్చి జిల్లా విద్యాశాఖాధికారప్రతినిధి ఒకరు తెలియపరుస్తూ, ఈ జిల్లాలో ఇప్పటికి 900 పాఠశాలలు నిర్వహింపబడుతున్నాయంటూ, ఇందులో ప్రాథమిక పాఠశాలలు, మాధ్యమిక పాఠశాలలు కూడా ఉన్నాయనీ, గత మూడేళ్ళనుండి విద్యావిధానాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వం తీవ్రంగా కృషి సల్పుతూ వచ్చిందనీ అన్నారు

ఇదేగాక వయోజనవిద్య రాత్రి పాఠశాలలు, మొదలగువాటి విద్యాభివృద్ధిగూర్చి ప్రభుత్వం ప్రత్యేక కృషి సల్పిందంటూ ఈ కార్యక్రమాల్లో సాంఘికసేవా సమితి వారు కూడా కృషి సల్పారని తెలిపారు.

మాతనంగా మరికొన్ని పాఠశాలలు నెలకొల్పడంగూర్చి మాట్లాడుతూ, కొత్తగా నెలకొల్పాలనేవి పాఠశాలలను గూర్చి ఇదమిత్థమంటూ ఇప్పటికింకా ఏమీ నిర్ణయం కాలేదన్నారు (స్వ వి)

సంగయ్య సాధించినది ప్రపంచంలోనే పెద్దరికార్డు

ఎకరానికి 136 మణుగులధాన్యం: కృషిపండిత బిరుదులు పొందేవారి పేర్లు

న్యూఢిల్లీ, జనవరి 4 శ్రీ జయపాల్ భనేరా (ఉత్తర ప్రదేశ్) వర్దాక్ గురుదేవ్ సింగ్ (పంజాబ్) శ్రీ వలాయ్ తిరాం (పంజాబ్) శ్రీ జంగమసి సంగయ్య [కూర్గ్] శ్రీ భీమ్‌గౌడా దాదా (బొంబాయి) శ్రీమాన్ రామచంద్రా మరాఠీ [బొంబాయి] ఈ అర్హులకి ఈ పంచత్సర కృషి పండితి పట్టాలు, అందుకు ప్రభుత్వం ఇస్తున్న బహుమానాలు లభించాయి వీటికి గాను 5,000 రూపాయలు నగదుగాని, లేక 7,700 ఖరీదుచేసే ట్రాక్టరునుగాని ప్రభుత్వం వీరికి బహూకరిస్తుంది ఇందులో ఏదిగ్రహించినా వారు గ్రహించవచ్చు

మంగళవారంనాడు ఢిల్లీలో ఈ పట్టప్రధానోత్సవమున్నూ, బహుమతి సమర్పణోత్సవమున్నూ జరుగుతాయి. ప్రధాని పండితి నెహ్రూ వీరికి ఈ పట్టములను, ఈ బహుమతులను ఇస్తారు. దేశంలో పంట ఎక్కువ పండించి, కొత్త రికార్డులను నెలకొల్పిన రైతులకు భారత వ్యవసాయ పరిషత్తువారు ఈ బహుమతులను, ఈ పట్టములను ఏర్పాటుచేశారు

సంగయ్య సాధించింది ప్రపంచంలోనే రికార్డు

కూర్గురాష్ట్ర నివాసి శ్రీ జంగమసంగయ్య పరిపంటలో ప్రపంచంలోకల్లా ఘనమైన రికార్డును సాధించారు. ఈయన ఎకరానికి 136 మణుగుల ధాన్యం నేర్చి, 14 టన్నుల పంటను పండించారు ఇది ప్రపంచంలోకల్లా అధిక పంటను అధికారులు అంటున్నారు. ఈ కృషి పండితి పట్టాన్ని పొందిన తక్కిన రైతులు వారువారు పండించిన పంటల్లో ఇండియాలోని ఆ పంట రికార్డులను అధిగమించివేయగా ఈ కృషి పండితులందరిలోను శ్రీ జయపాల్ చంద్రా అల్ప వయస్కుడు. ఆయన వయస్సు 28 ఏండ్లు మాత్రమే ఈయన ఎకరానికి 133½ మణుగుల బంగాళాదుంపలు పండించారు ఇంతవరకు రికార్డు ఇండియాలో 75½ మణుగులు మాత్రమే

శ్రీ వలాయ్ తీరాం నెలకలు వేసారు ఎకరానికి 46మళ్ళు, 3 నేర్ల రిటాటాలు పండించారు వర్దాక్ గురుదేవ్‌సింగ్ గోధుమలు పండించారు. ఈయన ఎకరానికి 71½ మణుగులు పండించారు. శ్రీ రామచంద్రమరాఠీ బ్రజ్రా వేసారు. ఈయనఎకరానికి 29½ మణుగులు పండించారు. శ్రీ భీమ్‌గౌడా జవార్ వేసి ఎకరానికి 24½ మణుగులు పండించారు

పరిపంటలు ప్రపంచ రికార్డును దాటిపోయి శ్రీ సంగయ్య తన పొలాన్ని ఈ విధంగా మరమ్మత్తు చేసాడు ఎకరానికి పదహారు పెంట కట్టాడు 2500 పౌనులు ఆకుఅలమూ తొక్కాడు అరబస్తా భూమికల పాడిదల్లాడు ఆకు ఊడ్పుకుముందు ఆరుసార్లు పొలాన్ని దున్నాడు ఒక పొలంలో జాలు పెరిగిన ఆకుమడ్డి, కలుపుతీయడంయందు ఎక్కువగా శ్రద్ధచూపించాడు కంకెవేసి, తోలికుప్ప పంట సిద్ధమయ్యేదాకా, నీరు పకాలానికి పొలానికి పెట్టాడు. ఊడ్పులు ఆగస్టు నెలలో పూర్తిచేసాడు

భాషారాష్ట్రాల నిర్మాణానికి హైద్రాబాద్ విభజన ముఖ్యం

సరిహద్దు నిర్ణయ సంఘం ఏర్పడాలని అఖిలభారత భాషారాష్ట్ర సమితి కోరిక

నాగపూరు, జనవరి 4 హైదరాబాదును విచ్ఛిన్నం చేయకపోతే ఆంధ్రా మొదలైన భాషారాష్ట్రాల నిర్మాణోద్దేశ్య వమ్మయిపోతుందనే అభిప్రాయాన్ని అఖిలభారత భాషారాష్ట్ర సమితివారు నేడు వెల్లడించారు

ఆంధ్రరాష్ట్రంతోబాటు సంయుక్త మహారాష్ట్రము, కర్ణాటకము, మహాగుజరాత్, ఐక్యకేరళ, సంయుక్తకర్ణాటక, తమిళనాడులను సత్వరంగా ప్రత్యేకరాష్ట్రాలు చేయడానికి ఉపక్రమణీకగా తిరువాన్కూర్- కొచ్చిన్‌రాష్ట్రమును, పరిసరప్రాంతాలు కలిపి పునర్విర్మించాలని సభవారు తీర్మానించారు

భాషారాష్ట్రాభివృద్ధి విషయమై దేశమునందలి వివిధ ప్రాంతాల నుండి సమితికి తాజా నివేదికలు వచ్చాయని, ముఖ్యంగా ఆంధ్రలో బ్రహ్మాండమైన పరివర్తనలు జరిగాయని డా॥ లంకసుందరం చెప్పి యింకా ఇలా అన్నారు వచ్చే యాపద్భారత భాషారాష్ట్ర మహాసభను మార్చిలో హైదరాబాదులో జరపడానికి యేర్పాటులు సాగుతున్నాయి భాషారాష్ట్రాల స్థాపనకు అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని సభ్యులను ఆదేశించడమైంది"

అన్ని విషయాలను క్రొత్తగా పరిశీలించాలి

విజయవాడ, జనవరి 4 ఆంధ్రమును ప్రత్యేక రాష్ట్రంగా చేయడంవల్ల యేర్పడే సమస్యలన్నిటినీ క్రొత్తగా పరిశీలించాలని యాపద్భారత భాషారాష్ట్ర మహాసభాధ్యక్షుడు డా॥ లంకసుందరం గారు నేడు యిక్కడ కోరారు. 'వ్యా॥ వాంఛూ యెదుట పాత్యమివ్వడానికి ప్రస్తుత మద్రాసు ఎసెంబ్లీ సభ్యులు, ప్రజాసభ సభ్యులు మాత్రమే అర్హులైవున్నారు మద్రాసు లేకుండా ఆంధ్రరాష్ట్రమును నిర్మిస్తారంటే మద్రాసు తమిళులదని అర్థం కాదు ఆంధ్రదేశము, తక్కిన మదరాసు రాష్ట్రము తమ రాజధానులను మదరాసు నగరంలో వుంచుకోవాలి' అని డా॥ లంకసుందరం అన్నారు.

లంకసుందరం చెప్పి యింకా ఇలా అన్నారు వచ్చే యాపద్భారత భాషారాష్ట్ర మహాసభను మార్చిలో హైదరాబాదులో జరపడానికి యేర్పాటులు సాగుతున్నాయి భాషారాష్ట్రాల స్థాపనకు అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని సభ్యులను ఆదేశించడమైంది"

అన్ని విషయాలను క్రొత్తగా పరిశీలించాలి

విజయవాడ, జనవరి 4 ఆంధ్రమును ప్రత్యేక రాష్ట్రంగా చేయడంవల్ల యేర్పడే సమస్యలన్నిటినీ క్రొత్తగా పరిశీలించాలని యాపద్భారత భాషారాష్ట్ర మహాసభాధ్యక్షుడు డా॥ లంకసుందరం గారు నేడు యిక్కడ కోరారు. 'వ్యా॥ వాంఛూ యెదుట పాత్యమివ్వడానికి ప్రస్తుత మద్రాసు ఎసెంబ్లీ సభ్యులు, ప్రజాసభ సభ్యులు మాత్రమే అర్హులైవున్నారు మద్రాసు లేకుండా ఆంధ్రరాష్ట్రమును నిర్మిస్తారంటే మద్రాసు తమిళులదని అర్థం కాదు ఆంధ్రదేశము, తక్కిన మదరాసు రాష్ట్రము తమ రాజధానులను మదరాసు నగరంలో వుంచుకోవాలి' అని డా॥ లంకసుందరం అన్నారు.

విభజన తంతుకు అవలంభించాల్సిన పద్ధతి

సభవారు చేసిన మరొక తీర్మానం ఇలావున్నది "ఆంధ్రరాష్ట్రము యికముందు ఏర్పడబోయే ఇతరరాష్ట్రాలలోటు రాష్ట్రాలవుతే" వని బుజువు చేయడానికి ధార్ కమిటీవారు లెక్కలను తారుమారుచేశారు పక్షపాతిగా లెక్కలు తయారుచేయడానికి గాను ప్రభుత్వంవారు విడిపోయేప్రాంతాల అధికారులను జతకా నియమించాలి రాష్ట్రాల ఆస్తులన్నిటికీ క్రొత్తగా మార్కెటుధరల ననుసరించి ధరకట్టాలనే సిద్ధాంతం అత్యంత ప్రధానమైనదని నిర్వచించాలి ఈ ఆస్తిని విడిపోయే రాష్ట్రాలకు జనాభా, ఆదాయ సిద్ధాంతము ననుసరించి పంచిపెట్టాలి. అందరికీ న్యాయం కలగడానికిగాను నవ్యప్రదేశరాష్ట్రానికి రొక్కంగా పరిహారం ఇవ్వాలి"

శ్రీ పొట్టి శ్రీరాములుకు జోహార్లు

భాషాప్రయుక్త రాష్ట్ర విభజనపథమును ఉజ్వలంచేసిన శ్రీ పొట్టి శ్రీరాములు గారి మహా త్తరమైన త్యాగమునకు సభవారు జోహారులుఅర్పించారు

మైసూరును విచ్ఛిన్నం చేయాలనీ- ఐక్యకేరళ, సంయుక్తకర్ణాటక, తమిళనాడులను సత్వరంగా ప్రత్యేకరాష్ట్రాలు చేయడానికి ఉపక్రమణీకగా తిరువాన్కూర్- కొచ్చిన్‌రాష్ట్రమును, పరిసరప్రాంతాలు కలిపి పునర్విర్మించాలని సభవారు తీర్మానించారు

భాషారాష్ట్రాభివృద్ధి విషయమై దేశమునందలి వివిధ ప్రాంతాల నుండి సమితికి తాజా నివేదికలు వచ్చాయని, ముఖ్యంగా ఆంధ్రలో బ్రహ్మాండమైన పరివర్తనలు జరిగాయని డా॥ లంకసుందరం చెప్పి యింకా ఇలా అన్నారు వచ్చే యాపద్భారత భాషారాష్ట్ర మహాసభను మార్చిలో హైదరాబాదులో జరపడానికి యేర్పాటులు సాగుతున్నాయి భాషారాష్ట్రాల స్థాపనకు అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని సభ్యులను ఆదేశించడమైంది"

'ఆంధ్ర సరిహద్దుల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం కూడదు'

చిత్తూర

గంటల పంచాంగం

నందన సం॥ పౌష శు॥ షష్ఠి
1953 సం॥ జనవరి 6 మంగళవారము
మూ॥ షష్ఠి రా 12-26 పూర్వ ఉ 7-8
వర్జ్యం ప 8-38 ల 8-26 కు
, శు॥ సప్తమి జనవరి 7 బుధవారం
శు॥ సప్తమి రా 2-42 ఉత్త ప 10-30
వర్జ్యం సా 7-46 ల 9-32 కు

ఆంధ్రపత్రిక
ఒకరు లేయని యొసరించిన కరవం
తుప్రియమగు తన మనంబున కగు అ
శాంతులను నవసేయుటకిని కరాయుటకు
కరమతర్మకరణకుం కెల్లన్ (మహాభారతము)

నందన సం॥ పౌష శు॥ షష్ఠి
మంగళవారం

వాంచూకు నచ్చచెప్పవలసిన విషయాలు

అతి వాడుదుడుకులు లేకుండా, సాధ్యమైనంత శీఘ్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం ఎలాగనే విషయాన్ని విచారించేందుకు న్యాయమూర్తి కాశీనాథ్ వాంచూ రేపు మద్రాసు వస్తున్నారు వీరు ఏయే విషయాలను విచారించగలరో, వీరు ఏ ధోరణిలో కేంద్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పించగలరో ఇదివరకే సూచించి వున్నాము విభజనకు సంబంధించిన ఆర్థికాది విషయాలతో పాటు ఆంధ్ర, ఆంధ్రేతర రాష్ట్రాలకు కొన్నాళ్ళ వరకు ఒకే గవర్నరు, ఒకే న్యాయస్థానం వుండవలసిన అవసరాన్నీ, అలా ఉన్నందువల్ల ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ రాజధానీ సమస్య ఏవిధంగా సులభంగా పరిష్కారం అయ్యేదీ, న్యాయమూర్తి విచారింపవలసి వుంటుందని, విచారింపగలరని స్థూలంగా తెలిస్తున్నాము ఆంధ్రదేశంలో ఫిషట్టణంలోనైనా ప్రభుత్వ కార్యాలయాలను స్థాపించడానికి తగిన భవనాల వసతి వున్నదో, లేదో, విచారించిన మీదటగాని న్యాయమూర్తి వాంచూ మద్రాసులో నే, ఆంధ్రరాష్ట్ర రాజధానిఏర్పడే వరకూ, ఆంధ్రప్రభుత్వ కార్యాలయాలు మద్రాసులో నే వుండటం అవసరమని సిఫార్సు చేయజాలరు

యథార్థంగా ఆంధ్రదేశంలోని ఏ ప్రధాన, పెద్ద నగరంలో నైనా ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయడానికి తగిన భవనాలు వున్నట్లు న్యాయమూర్తి వాంచూ భావించిన ఆంధ్ర ప్రభుత్వ తాత్కాలిక రాజధానికి ఏది అనువైన నగరమో సూచింపవచ్చును అంతమాత్రాన న్యాయమూర్తి వాంచూగారికి వ్యక్తులుగాని, ప్రజా సంస్థలు గాని సమర్పించే నివేదికలలో విధిగా తాత్కాలిక రాజధానికి తగిన పట్టణమును సూచించుట అవసరమని అభిప్రాయపడరాదు ఏ మహానగరంలోనైనా కొత్త భవనాల నిర్మాణావసరం లేక రాష్ట్ర రాజధానిని ఏర్పాటు చేయడం సాధ్యం గాదు ఏనాటికైనా విశాలాంధ్ర ఏర్పడాలని, హైదరాబాదు రాజధాని కావాలని కోరుతూ "తాత్కాలిక రాజధాని"ని దాదాపు ఒక కోటి రూపాయలు ఖర్చు చేయడం వివేకవంతంగాదు. హైదరాబాదు విభజన ఇంతలో జరగదని మేమనుకోనుటలేదు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి, మూత్న ఆంధ్ర ప్రభుత్వం సమర్థతతో రాష్ట్ర పరిపాలనను సాగించిన, నాయకత్రయ నివేదిక ననుసరించి, స్వర్గీయ పటేల్ వాగ్దానాలను అనుసరించి ప్రధాన మంత్రి హామీలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఇతర భాషా రాష్ట్రాల నిర్మాణానికి పూనుకొనగలదు మద్రాసులో, ఆంధ్ర రాజధాని ఏర్పడే వరకూ, ఆంధ్రప్రభుత్వ కార్యాలయాలు ఉండ నవసరంలేదని తీర్మానించుకొని ఆంధ్రలో నే తాత్కాలిక రాజధానినిఏర్పాటు చేసుకొనడానికి ప్రయత్నించిన, అందువల్ల అయ్యే కోటి రూపాయిల ఖర్చు అలా వుంచినా, హైద్రాబాద్ విభజన జరుగవలసినంత త్వరగా జరక్క పోవచ్చును

వీటన్నింట్నీ గమనించి ఆంధ్రనాయకులు, ఆంధ్ర రాజధాని ఏర్పడేవరకూ ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలు మద్రాసులోనే వుండాలని, అలా వుండటం అవసరమని న్యాయమూర్తి వాంచూగారికి నచ్చచెప్పవలసిన విషయాలు

అయితే వాడుదుడుకులు లేకుండా, సాధ్యమైనంత శీఘ్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం ఎలాగనే విషయాన్ని విచారించేందుకు న్యాయమూర్తి కాశీనాథ్ వాంచూ రేపు మద్రాసు లో వుండాలని, అలా వుండటం అవసరమని న్యాయమూర్తి వాంచూగారికి నచ్చచెప్పవలసిన అవసరం వున్నప్పుడే రెండు రాష్ట్రాలకూ ఒకే గవర్నరు, ఒకే న్యాయస్థానం వుండవలసిన అవసరం ఏర్పడుతుంది మద్రాసు నగరంలో ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలు ఉండవలసిన అగత్యం ఏర్పడనందుకున్నప్పుడు ఒకే గవర్నరు, ఒకే న్యాయస్థానం ప్రసక్తి రానేరాదు న్యాయమూర్తి వాంచూగారి విషయాలను ప్రత్యేకం విచారింపనున్నారు గనుక, ఆంధ్రనాయకులు అందరూ, ఆంధ్రప్రజా సంస్థలు అన్నీ, ఆంధ్రరాష్ట్ర రాజధాని ఏర్పడే వరకూ మద్రాసులోనే ఆంధ్రప్రభుత్వ కార్యాలయాలు వుండాలనీ, అట్టి ఏర్పాటుకు ఒకేగవర్నరు, ఒకే న్యాయస్థానం వుండటం అవసరమైన అట్టి ఏర్పాటుకు అంగీకరింపగలమని విస్పష్టంగా ఆంధ్ర ప్రజానీక నిశ్చితాభిప్రాయంగా తెలియజేయాలి

ఆర్థిక వ్యవహారాలు, పరిపాలనా సౌకర్యం మొదలైన విషయాలను గురించి న్యాయమూర్తి వాంచూగారికి తెలుపవలసిన విషయాలు ఏమీ లేవు అయితే ఒకే గవర్నరు, ఒకే న్యాయస్థానం వుంటూ మద్రాసులోనే ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసుకొనదలిస్తే ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఎందుకని కొందరు ప్రశ్నించవచ్చును గవర్నరు, హైకోర్టుపై అసంతృప్తిచెంది మనం రాష్ట్రం కోరడంలేదు అభివృద్ధి కార్యక్రమాల విషయంలో మద్రాసు ప్రభుత్వం ఆంధ్రప్రాంతానికి అన్యాయం చేస్తున్నదని, ఆంధ్ర ప్రాంతానికి ప్రత్యేక ప్రభుత్వము న్న ఆంధ్ర ప్రాంతం డబ్బు ఆ ప్రాంతి అభివృద్ధికే వినియోగింపబడగలదని, ఆంధ్ర జాతి సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేకరాష్ట్రం దోహదం చేయగలదని ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని కోరుతున్నాము మద్రాసులో ప్రభుత్వ కార్యాలయాలుండి ఆంధ్ర, ఆంధ్రేతర రాష్ట్రాలకు ఒకే గవర్నరు, ఒకే న్యాయస్థానం వుండటం వల్ల ఆర్థిక ఈర్ష్యదానికి ఎట్టి ప్రతిబంధకాలూ లేవు

ఏర్పడనున్న ఆంధ్రరాష్ట్ర ఆర్థికస్థితి ఏవిధంగా వుంటుందో ఏమూత్రం గ్రహించ కర్లినా మనం తాత్కాలిక రాజధానిని గురించి తెలంద నేతలందము ఆంధ్రప్రాంతంలో కొత్త విద్యా సంస్థలను, చికిత్సా కేంద్రాలను ఏర్పరచుకోవలసి వున్నది కృష్ణాలోయ అభివృద్ధి పథకాల పరిశీలనను సాగింపవలసి వున్నది ప్రత్యేకాంధ్ర ప్రాంత బడ్జెటు పంచవర్ష ప్రణాళిక అమలు పూర్తి అయ్యేవరకూ తరుగు బడ్జెట్ గానే వుంటుంది ఈపరిస్థితులలో తాత్కాలిక రాజధాని కని డబ్బు వ్యయం చేయడం ఏమాత్రం వాంఛనీయంగాదు. సాధ్యమైతే హైద్రాబాదు విభజన జరిగే వరకూ, విశాలాంధ్ర ఏర్పడే వరకూ ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలు మద్రాసులో వుండాలనే కోరవలసి వుంటుంది

రాష్ట్ర సరిహద్దుల సమస్య: చిత్తూరు జిల్లాబోర్డు తీర్మానం

మిగతా జిల్లాబోర్డులుకూడా తీర్మానించాలని విజ్ఞప్తి

ఒంగోలు, జనవరి 2: ఆంధ్ర రాష్ట్రం సరిహద్దులవిషయమై చిత్తూరు జిల్లాబోర్డువారు ఇటీవల చేసిన తీర్మానాన్ని సమర్థిస్తూ అదే విధంగా ఇతర జిల్లాబోర్డులవారు కూడా తీర్మానాలు చెయ్యాలంటూ ఆంధ్ర మహాసభ స్థాయి సంఘ సభ్యులు శ్రీ నున్నా పున్నయ్యగారిలా ప్రకటిస్తున్నారు

"ఇటీవల చిత్తూరు జిల్లాబోర్డు వారు శ్రీ వెంకట్రరాయ నాయుడుగారి అధ్యక్షతన సమావేశమై ఆంధ్ర రాష్ట్రములో చేరవలసిన భాగాలపై గావించిన తీర్మానము చాల సమంజసముగాను, సమర్థనీయముగాను, యుక్తియుక్తముగాను యున్నదనడం అతిశయోక్తికాదు ఇప్పటిలో హోసూరు, క్రిష్ణగిరి, బాగ్నేరి, తిరువళ్ళూరు, గుడియాతం, ఆర్కోణం వగైరా ప్రాంతాల సమస్యపై నిర్దిష్టంగా ఆందోళన జరిపి దేవ్రడబోయే నూతన ఆంధ్ర రాష్ట్రములో చేర్చులాగున జాయకులు అందోళన జరిపి సేలం, చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాటుజిల్లాలు బిగాద ప్రాంతాలనీ, వాటిలోని తెల్గు తాలూకాలను ఆంధ్ర రాష్ట్రంలో చేర్చవలసిందిగా ప్రభుత్వం వారికి, సెహ్రూ గార్కిని తెలియ పరచవలయును. ఇటీవల సేలంజిల్లా ప్రముఖుడు మునిరెడ్డిగారు గావించిన ప్రకటనను ప్రతివారు సమర్థించి ఆవాదమునకు బలం చేకూర్చి అందోళన గావించవలయును లోగడ హోసూరు, క్రిష్ణగిరి ప్రాంతాల కాంగ్రెసు సంఘాలు మన ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘములోనే లీనమై యున్నట్లు రూఢిగా తెలియుచున్నది ఈ సమయంలోనే చిత్తూరు బోర్డువారు గావించిన తీర్మానమును ఇతర జిల్లాబోర్డులు వారున్నూ తీర్మానములు గావించి సదరు ప్రాంతములను వివాద ప్రాంతములుగా పైవారు గుర్తించునట్లు ఆందోళన గావించి సదరు తీర్మానములను వ్యావాం భూ గార్కి సమర్పించవలయును అంధ్ర జాయకులు ముఖ్యంగా శ్రీయుతులు ప్రకాశం పంతులు, సంజీవరెడ్డిగారలున్నూ పైసమస్యలను పరిష్కరించవలసిందిగా కోరుచున్నాను ఇట్టితరి అరవ జాయకులు గావించు ప్రకటనలు సైనను చూచి మనలోని విభిన్న వర్గాలవారు మద్రాసును కమీషనరు రాష్ట్రంగా యేర్పాటు చేయించుటలో తీవ్రకృషి సల్పువలసిందిగా కోరుచున్నాను"

కర్నూలుజిల్లా ప్రజల కొక విజ్ఞప్తి

కర్నూలు, జనవరి 2 కర్నూలు జిల్లాబోర్డుసభ్యులు శ్రీ కె వీ పాలయ్యగారిలా ప్రకటిస్తున్నారు:

"డిసెంబర 26 వ తేదీన రాయలసీమ మహాసభలో శ్రీ కె సీ రెడ్డిగారు, కర్నూలుజిల్లావారు, ఆంధ్ర రాష్ట్ర నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారని చేసిన వింతవాదన కోపనీయము కాజిల్లాబోర్డువారు తక్షణమే నిర్వివాద ప్రాంతాలతో రాష్ట్రనిర్మాణం జరగాలని తీర్మానించాము కాసవసభ్యులందరు రాష్ట్రాన్ని కోరుతూ, శ్రీ భాగు ఒడంబడిక తుచతప్పకుండా అమలు జరపాలని కోరుతూవున్నారు శ్రీ కె సీ రెడ్డిగారు, రాయలసీమ ప్రజానీకానికి ప్రతినిధులుకారని అందరికీ తెలిసినవిషయమే. 40 సం॥ లుగా ఆంధ్రుల చేసిన ఆందోళన ఫలితంగా, రాష్ట్రనిర్మాణానికి నెహ్రూ పండితుడు చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఈభూస్వామి బైఖరిని రాయలసీమ ప్రజా నీకం, ముఖ్యంగా కర్నూలుజిల్లా ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

'సిద్ధేశ్వరం, నందికొండ మొదలయిన ప్రాజెక్టులను తక్షణం అమలు జరపాలి'

కరువుపరిస్థితుల పరిశీలనసంఘంవారికి కడపప్రజల విజ్ఞప్తులు

కడప, జనవరి 3 రాయలసీమ అభివృద్ధికి సంబంధించిన మైనరు మేజరు ఇరిగేషన్ ప్రణాళికలన్నింటినీ, సిద్ధేశ్వరం, నందికొండ ప్రాజెక్టుల నిర్మాణంతోసహా వెంటనే అమలు జరపాలనీ వాటికి ప్రథమశ్రేణి ప్రాముఖ్యమివ్వాలనీ రాయలసీమ కరువుపరిస్థితుల పరిశీలనకు నిన్న సాయంకాలం ఇక్కడికి వచ్చిన ఉన్నతాధికారుల సంఘానికి ఇక్కడి అనేకమంది ప్రముఖులు ఘంటాపథంగా చెప్పారు. అంతకు ముందీసంఘంవారు రాయచోటి తాలూకాలో పర్యటించారు.

రాయచోటి తాలూకాలోని కంచరమ్మగండి చెరువును వారు చూడడానికి వెళ్లినప్పుడు మద్రాసు శాసనసభ్యులు శ్రీ వై ఆదినారాయణ రెడ్డిగారు ఆసంఘంవారిని సందర్శించి కరువునివారణకు అనుసరించదగు కొన్ని కార్యక్రమాలను వారికి సూచించారు

కడపలో ఆసంఘంవారిని సందర్శించి వివిధవిషయాలు తెలియజేసిన వారిలో శ్రీమతి కె రామసుబ్బమ్మ, శ్రీయుతులు వి చిదానందం ఎం ఎల్ ఎ, ఎస్ శివరామిరెడ్డి ఎం ఎల్ ఎ జనాబ్ ఖాదర్ మొహిద్దీన్, జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ టి పుల్లారెడ్డి, సదరాము శాసనసభ్యులు శ్రీ పి సరస్వతీరెడ్డి, డాక్టర్ టి బి శ్రీనివాసరావు వాచార్యులు ప్రభృతులున్నారు

జిల్లాప్రజలందరి తరపున శ్రీ పుల్లారెడ్డిగారు ఈసంఘంవారికి తమ అభిప్రాయాలు తెలియజేస్తూ రాయలసీమ ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం సరిగ్గా గుర్తించలేదనీ కృష్ణానదీజలాలను తమ ప్రాంతానికి వినియోగించుకోవాలని సర్కారు జిల్లాలలోని ఆంధ్రసోదరులు వాదిస్తున్నారనీ, రాయలసీమలో కరువును నివారించాలంటే ప్రభుత్వం వెంటనే గండికోట, సిద్ధేశ్వరం ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకోవాలనీ వీటిని పంచవర్ష ప్రణాళికలో జరుగవలసిన పనులలో ప్రథమ శ్రేణి జాబితాలో చేర్చాలనీ చెప్పారు.

ఈజిల్లాలో కరవు పరిస్థితులవల్ల అనేక కష్టనష్టాలకు గురయినవారిలో కల్లా హరిజనులేముఖ్యులనీ వర్షాభావంవల్ల వ్యవసాయ మాగిపోవడంవల్ల కూలీదొరక్క నిరుద్యోగులయినవారు హరిజనులనీ మద్రాసు శాసనసభ్యులు శ్రీ వి వెంకటసుబ్బయ్యగారు ఆసంఘంవారికి తెలియచేశారు హరిజనాభ్యుదయం, వ్యవసాయాభివృద్ధి విషయాలపట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలని శ్రీ వెంకటసుబ్బయ్యగారు ఆసంఘం వారికి సూచించారు చేముల గ్రామంలోని జాయనిచెరువును పునరుద్ధరిస్తే ఆ గ్రామస్థుల కది అనేకవిధాల ఉపయోగపడుతుందని పులివెందుల తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సుంకు రామసుబ్బయ్యగారు ఆసంఘంవారికి తెలియచేశారు.

జిల్లాలో రైతులకు వ్యవసాయం నుంచేసే అయిష్టత పుట్టుకొచ్చిందనీ, మాటిమాటికి విసో ఒకసంఘం వచ్చి కరువుపరిస్థితులు పరిశీలించి పోవడమే తప్ప ఇంతవరకు చెప్పుకోతగ్గ పనులేమీ జరక్క పోవడంవల్ల ఇక్కడి ప్రజలు విసుగెత్తి పోయివారనీ, రాయలసీమను ఈ క్షామపీడనం నుంచి తప్పించాలంటే వెంటనే మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రణాళికలన్నింటినీ అమలు జరపాలంటూ మద్రాసు శాసనసభ్యులు శ్రీ ఎస్ శివరామిరెడ్డిగారొక విజ్ఞాపనపత్రం సమర్పించారు సిద్ధేశ్వరం గండికోట ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే పూనుకోవాలనే విషయంలో అభిప్రాయభేదం అసేదీ లేదనీ జిల్లాలో ఇప్పుడున్న పరిశ్రమలను అభివృద్ధిచేసి కొత్తవాటిని నెలకొల్పాలనీ, రోడ్లు మొదలయినవాటిని బాగుచెయించి పరిశ్రమల వృద్ధి చెయ్యాలని డాక్టర్ టి బి. ఎస్ రాఘవ చార్య సూచించారు

చెన్నారువద్ద పెన్నానదికి వంతెన కట్టాలని జనాబ్ ఖాదర్ మొహిద్దీన్ సూచించారు. మద్రాసుశాసనసభ్యులు శ్రీ వి చిదంబరం, శ్రీ ఆ వీరభద్రరావుగారలు బద్వేలు తాలూకా ప్రజలకు జరుగవలసిన సహాయం, శ్రీ ఎస్ శివరామిరెడ్డిగారు రాజంపేట తాలూకా ప్రజల సహాయానికి జరుగవలసిన పనులను గురించి ముఖ్యంగా యీ సంఘంవారికి చెప్పారు.

ఈ విజ్ఞప్తులకు సమాధానం చెపుతూ శ్రీ భట్టాచార్య తాము తదితర సభ్యులు నిపుణులం కామనీ, తమ సంఘాన్ని ఆ పేరుతో పిలవడం భావ్యం కాదనీ అన్నారు క్షామప్రాంతాలలో ప్రజల పరిస్థితులను కనుగొని, ప్రజల విజ్ఞప్తులను పేర్కొని ప్రభుత్వానికి సంఘం వారికి తెలియచేశాము.

వెంటనే ప్రజల సహాయోగకారిగా వుండి కాళ్ళతెంగా రాయలసీమ నుంచి కరువును రూపుమాపే కార్యక్రమం పట్ల తమకు శ్రద్ధ ఎక్కువని కూడా ఆయన వివరించారు.

అదేరోజు రాత్రి యీ సంఘం వారు ఇక్కడినుంచి మద్రాసుకు బయలుదేరి వెళ్లారు. (స్వ వి)

కమ్యూనిజముకు అడ్డుకట్ట సోషలిజం

అటీ అభిభాషణ

న్యూఢిల్లీ, జనవరి 4 ఆసియాలో కమ్యూనిజం వ్యాప్తికి సోషలిజం అడ్డుకట్టగా వుండగలదని బ్రిటిష్ లేబర్ పార్టీ వారు పార్లమెంట్ అట్లీ అన్నారు

అట్లీ రంగూనులో జరగనున్న ఆసియా సోషలిస్టు మహాసభకు వెళుతూ పెడిక్కడికి వచ్చారు. పల్లింగ్టన్ విమానాశ్రయంలో వారు దిగటంతోటే ముందుగా ప్రధాన మంత్రి నెహ్రూవారికి స్వాగతం చెప్పారు అట్లీ ప్రభుత్వ ఆతిథిగా ప్రధాన మంత్రితో విడిదిచేస్తున్నారు. భారతదేశ స్వాతంత్ర్యం పొందాక అట్లీ ఈ దేశానికి రావడం ఇదే మొదటిసారి ఆయన బ్రిటను ప్రధానిగా వున్నప్పుడు మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంగతి తెలిసిందే.

ఆసియాలో కమ్యూనిజం వ్యాప్తికి సోషలిజంఅడ్డుకట్టగాఉండగలదని మీరుభావిస్తున్నారా అని అడిగ్గా, 'నిశ్చయంగా'అని ఆయన సమాధానం చెప్పారు.

ఈ ఏడాది ఈజిప్టు రిపబ్లిక్ అయ్యేసూచన

కైరో, జనవరి 4 ఈ ఏడాదిలో ఈజిప్టు రిపబ్లిక్‌గా ప్రకటింపబడుతుందనీ, ప్రధాని జనరల్ నజీబ్ ఏకగ్రీవంగా ప్రథమాధ్యక్షుడుగా ఎన్నిక అవుతాడనీ 'అక్టోబర్ ఎల్యూం' అనే పత్రిక నేడు ఒక జోస్యం ప్రకటించింది

ఈ ఏడాది జరిగేదిగా ఆ పత్రిక తెలిపిన మిగతా అంశాలు: జనరల్ నజీబ్ వివిధ జేలాలకువెళ్ళి ప్రధానమైన రాజకీయఫలితాలు సాధిస్తారు ఈ ఏడాది మొదట్లో బ్రిటన్ జాస్యధోరణి అవలంబిస్తుందిగాని, ఈజిప్టు ప్రజాభిప్రాయం ఒత్తిడివల్ల తర్వాత ఆ ధోరణిని మార్చుకోవలసి వస్తుంది ఆర్థిక పరిస్థితులు ఇంకా అధ్వాన్నమై, దృఢమైన చర్యలు తీసుకోవలసి వస్తుంది రాజకీయరంగంలో మరి కొన్ని సంచలనాలు కావచ్చు.

సంపాదకునకు లేఖలు

ఆంధ్రరాష్ట్రము-ఉద్యోగులు

ఆర్యా, ఆంధ్ర రాష్ట్రము అవతరిస్తే, దానికి కావలసిన తెలుగు ఉద్యోగులు ప్రస్తుత మద్రాసు ప్రభుత్వము క్రింద తగినంతమంది లేరనీ, కొంత మంది అరవ ఉద్యోగులను ఆంధ్ర రాష్ట్రము అరువు తెచ్చుకొన వలయునని 1949-50 పార్టీకను కమిటి లేటతెల్ల మయినది ఆంధ్ర రాష్ట్రము ఒడుదుడుకులు లేకుండా పని చేయాలంటే ప్రభుత్వోద్యోగులు కష్టపడి, ప్రజల మేలుదృష్టి యందుంచుకొని పని చేయవలసిన అవసరమెంతైనవుంది ఆంధ్రులలో తగిన సమర్థులు లేరని అరవ ఉద్యోగులను అరువు తెచ్చుకొనడం ఆంధ్రుల దృష్టిమువకు, ఆంధ్రులకు యెంతైనా అవమానకరము

అవతరించే ఆంధ్ర రాష్ట్రములో పిలైవన్ని ఉద్యోగములలో ఆంధ్రులే యుండవలయునని దీనికి అనుకూలముగ నేను ఒక సూచన చేయుచున్నాను.

డిప్యూటి కలెక్టరు, పోలీసు డిప్యూటి సూపరింటెండెంటు మొదలగు పెద్ద ఉద్యోగములకు ఈ సంవత్సరము ఆఖరు, వచ్చేవారు నెలలలో మద్రాసులో మద్రాసు పబ్లికు సర్వీసు కమీషను వారిచే వ్రాత పరీక్ష జరుప బడినది

వాటి ఫలితాలింకను తెలియలేదు ఆంధ్ర ఉద్యోగుల తరుగుదనం వికార్యంగా తేల్చి, తదనుగుణంగా యీ ఫలితాలను ప్రకటించి, వాటిలో ఉత్తీర్ణులయిన వారికి కొంతకాలంపాటు శిక్షణ ఇస్తే క్రొత్తగా యేర్పడనున్న రాష్ట్రంలో ఉద్యోగుల కొరత కొంత వరకు తీరుతుంది ఈ విషయం విశదంగా పరిశీలించాలని ప్రభుత్వాన్ని అధ్యర్థిస్తున్నాను

గుంటూరు ఆర్ రంగయ్య,

* * *

రాయలసీమ రైతుల అగచాట్లు

ఆర్యా, మద్రాసు ప్రభుత్వంవారు 1952 జూలై 1వ తేదీన జారీచేసిన పుత్తరువు రైతులు తమ ధాన్య శేషాలు స్వేచ్ఛగా రైతులు మార్కెటు చేసుకొనడానికి అడ్డు తగులుతున్నది రైలు మీద ఒక జోనులో రవాణా చేసుకోవలెనంటే జిల్లా కలెక్టర్ల అనుమతి పొందాలి ఇతర జోనుల నుంచి తరలించాలన్నచో జిల్లా కలెక్టర్లే భూభాగంలో కుటుంబానికి 6 నెలల వరకు పరిపక్వ ధాన్యంమాత్రం ఇస్తారు ఇతర మార్గాలద్వారా ఒక జోనులో రవాణా చేసుకు నేవారికి యీ బాధ్యత లేదు కంభం మార్కాపురం వగైరా పెట్టాలు తాలూకాలలోని కొందరు సుంటూరు, కృష్ణాడెల్టా ప్రాంతాల్లో మాగాణి భూములు కలిగియున్నారు కుటుంబావసరాలకు పరిపక్వ ధాన్యం తెచ్చుకోవాలన్నా, అధికార్ల కుట్టూతిరిగి చాలా కష్టంగా మార్కెయే తెచ్చుకోగలుగుతున్నారు అసలే యీ పెట్టాలు తాలూకాలలో కరువు వ్యాపించి యున్నది కనుక రాయలసీమకు సహాయపడలేమన్న జాయకులు ప్రభుత్వం యిది గమనించి తన విధంగా పుత్తర్వు మార్పు చేయాలని కోరుతున్నాను

వారణాసి వెంకటకృష్ణమూర్తి,
మార్కాపురం

* * *

విజయవాడ స్టేషనులో ప్రయాణీకుల సౌకర్యాలు

ఆర్యా, విజయవాడపట్నం వ్యాపారకేంద్రము, రైల్వేజంక్షనుగలదు ఆంధ్ర దేశములో పదిబోర్డులయున్నది ఈ నగరమునకు ప్రతిదినము ఎన్నో వేలమంది ప్రయాణీకులు వచ్చుచున్నారు ప్రభుత్వమునకు రైల్వేలో తగినన్ని వెయిటింగ్ హాల్స్ (విశ్రాంతి భవనములు) లేక ఎంతో బాధపడుచున్నారు ప్లాట్ ఫారముపై ఉమ్ములు వేసి అంతఖరు చేయుచున్నారు ఇది ఆరోగ్యమునకు భంగకరముకాదా? రైల్వేవారు పరిశీలించి వెయిటింగ్ రూమ్స్ నిర్మించి ఈ కొరత తీర్చుదరని ఆశించుచున్నాను ఇట్లు

అప్పాబత్తుల వేణుగోపాలరావు,
విజయవాడ.

* * *

హిందీ ఉపాధ్యాయులకు "ప్రచారక"ట్రయినింగుఅవసరమని మద్రాసు, మైసూరు ప్రభుత్వాలు నిర్ణయించాయి కాని తెలుగు, తమిళము, ఉర్దు, సంస్కృతములలో పండిత ట్రైనింగు పరీక్షకు కలిగియున్న వారు యీ ప్రచారక ట్రైనింగు లేకపోయినను, హిందీలో విశారద, లేక విద్వాన్ మొదలగు కనీసఅర్హతకలిగియున్నచో వారికి పైనిబంధన వర్తించదు

హిందీలో ప్రచారక అర్హతలకు తోడుగా తెలుగు, తమిళం మొదలగు భాషలలో పరీయంటల్ టైటిలు కలిగియున్న కారణంగా హిందీ ప్రచారక ఉపాధ్యాయులు అనేక పాఠశాలలో తెలుగు, తమిళ పండితులుగా పని చేయుచున్నారు వీరు పైదాకేటలో గాని రాజమండ్రిలో గాని ట్రైనింగు పొందవలయునని ఇకా స్పెక్టర్లు నిర్బంధించుచున్నట్లు తెలియచున్నది

పండితి, ప్రచారక ట్రైనింగులకోర్సులు యించుమించు సమానమే, కావున, పండిత ట్రైనింగు పొందినవారు ప్రచారక పొందవలసరము లేదన్నే ప్రచారక ట్రైనింగు పొందినవారు పండిత ట్రైనింగు పొందవలసరము లేదనుట న్యాయము

ఈ విషయంలో ప్రభుత్వము తగిన చర్యలు వత్వరమే తీసుకొంటే గలదా?

యస్ ఆర్ శాస్త్రి,
(దక్షిణ భారత హిందీ ప్రచారసభ)
మద్రాసు, 5-1-53.

రాయలసీమ కరువు నివారణకు కొన్ని సూచనలు

శ్రీ ఎస్. శివరామరెడ్డి, బి. ఏ బి. ఎల్.
మద్రాసు శాసనసభ్యులు

రాయలసీమ గత 5 సంవత్సరముల నుంచి తీవ్రమైనక్షామానికి గురియైనది 1942 48లో రాయలసీమకు సంభవించిన క్షామంలో వ్యవసాయపన్నుసుమారు రు 10/- కోట్లవరకు అంచనా చేయబడింది 20 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంట దెబ్బతిన్నదనున్నూ, 10 లక్షల ప్రజలు కరువుకు గురియైనట్లనున్నూ అంచనా చేయబడింది ఆనాటి అడ్వయిజరీ ప్రభుత్వం కరువు పనులకుగాను 2 కోట్లు ఖర్చుపెట్టింది గత సంవత్సరపు కరువు అపూర్వమైనదని ప్రభుత్వమే అంగీకరించింది కాని కరువు పనులతోపాటు మేం తీసుకొనాయ కార్యక్రమానికి రు 8/- కోట్లకుపైగా మాత్రమే రాయలసీమకు గాను ఖర్చుపెట్టింది 1942 48 సంవత్సరంలో 10 లక్షల మంది కరువుకు గురియైతే పోయిన సంవత్సరం కనీసం అంతకు 4 రెట్లుగా ప్రజలు దెబ్బతినడంగాని, పంటకు నష్టం కావటంకానీ జరిగి వుంటుంది కాని మనప్రభుత్వం కరువు పనులక్రింద రాయలసీమలో పెట్టిన ఖర్చు చూస్తే ఆ అడ్వయిజరీప్రభుత్వమే ప్రజలపట్ల భయంతో పైన ఎక్కువ బాధ్యతకలిగి ప్రత్రించిందనటానికి పై సంఖ్యలే నిదర్శనం పోతే గత 5 సంవత్సరముల నుంచి సరుసగా కొనసాగుతున్న క్షామం వల్ల రాయలసీమలో పంటనష్టానికి విలువ కట్టినట్లయితే సుమారు 70, లేక 80 కోట్ల రూపాయలైనా అవుతుంది ఈ విధంగా రాయలసీమలో వ్యవసాయం నుంచే ఏమాత్రం గిట్టని వృత్తిగా తయారైంది రైతాంగంలో నిరుత్సాహం ప్రబలింది అప్పులు పెరిగాయి భూముల విలువలు తగ్గాయి రాయలసీమ కో-ఆపరేటివ్ యాక్సెస్యరీ కమిటీ రిపోర్టు ప్రకారం 1945 లోనే రాయలసీమలో 28 కోట్ల రూపాయలు అప్పు వున్నట్లు అంచనా చేయబడింది యీ నాడు అది ఇంకా కొన్నిరెట్లు పెరిగి వుంటుంది గత 5, 6 సంవత్సరముల నుంచి రాయలసీమలో క్షామంవల్ల వ్యవసాయంలో కల్గిన నష్టాన్ని, రైతాంగపు అప్పులభారాన్ని అంచనా వేసి వాటి నుంచి బయటపడే మార్గాలను సూచించేందుకు ప్రభుత్వం ఒక విచారణసంఘం నియమించాలి

ప్రత్యేక శ్రద్ధ అవసరం

రాయలసీమలో నున్న సాగుదల భూమిలో 100 కి 75 కు పైగా విస్తీర్ణంలో గట్టిధాన్యం పండిస్తున్నప్పటికీ ఈనాడు పుచ్చిపోయిన ఎర్రజొన్నలకు కూడా స్టోరులకు ఎగబడవలసి వచ్చిందంటే క్షామంవల్ల పరిస్థితి ఎంత తీవ్రతరమయిందో తెలుసుకోవచ్చు రాయలసీమ ప్రజల కండ్లనీళ్ళు తుడువటానికి రాష్ట్రకేంద్ర ప్రభుత్వాలు అప్పుడప్పుడు ప్రకటనలు చేస్తున్నా ఆచరణలో మాత్రం డబ్బుకేటాయింపు కూట వచ్చేటప్పటికి నిర్లక్ష్యం, ఉదాసీనత కనపడుతున్నాయి క్షామ పరిస్థితులను ప్రత్యక్షంగా చూడటానికి రాష్ట్ర కేంద్రప్రభుత్వాధినేతలు రాయలసీమకు వచ్చివెళ్లారు పార్టీ విభేదాలు చేసుకుండా రాయలసీమశాసన సభ్యులందరు రాయలసీమ అభివృద్ధికిగాను కేంద్రం రు 10 కోట్లు మంజూరు చేయాలని మద్రాసు వచ్చినప్పుడు కేద్యాయిని అర్థించడం జరిగింది దీనిని గురించి ఆలోచిస్తామనీ, తక్షణం రు 2 కోట్లు యివ్వబడుతుందనీ ఈ సందర్భంలో ఒక కమిటీ వేయబడుతుందనీ కేద్యాయిని చెప్పినహామీ కొంతవరకు నెరవేరింది 1942 లోనే రాయలసీమ ప్రజలు ఎన్నిసార్లు కోరినా కేంద్రప్రభుత్వం చెవిని యివ్వలేదు కనుక రాయలసీమకు సహాయపడలేమన్న జాయకులు ప్రభుత్వం యిది గమనించి తన విధంగా పుత్తర్వు మార్పు చేయాలని కోరుతున్నాను

వారణాసి వెంకటకృష్ణమూర్తి,
మార్కాపురం

* * *

విజయవాడ స్టేషనులో ప్రయాణీకుల సౌకర

'ప్రజల నైతికాభివృద్ధికి అవిరళ కృషి అవసరం'

బందరు పౌరసన్మానానికి డాక్టర్ రాధాకృష్ణ సమాధానం

బందరు, జనవరి 4 "విదేశాలఖారీ ఒత్తిడికిగాని, చెవ్వా చేతలకుగాని లోబడక, సత్యపథంలో కృషి చెయ్యడం వల్ల అంతర్జాతీయ రంగంలో భారత దేశ గౌరవం ఇనుమడించింది. మానవుడు కర్మవీరుడని ఉపనిషత్తులు చెపుతున్నవి ఆ ఆదేశాన్ననుసరించి మనం నడుచుకోవాలి మానవుని కళాభిజ్ఞతను, మన సత్సంప్రదాయాలను భంగపరిచే అభిరుచులను పురపాలక సంఘాలు పెంపొందింపరాదు" అని రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్‌గారు నేడు బందరు పురపాలకసంఘంవారు సమర్పించిన సమ్మాన పత్రానికి బదులు చెపుతూ అన్నారు

డాక్టరు రాధాకృష్ణన్‌గారు పురపాలక సంఘం కార్యాలయంవద్దకు రాగానే చైర్మన్ శ్రీ కె వరసింహారావుగారు, కమిషనర్ జనాబ్ బషీర్ అహమ్మద్ గారు పూర్ణకుంభంతో వేదమంత్రాలతో శ్రీ రాధాకృష్ణన్‌గారికి స్వాగతమిచ్చారు

తరువాత శ్రీ రాధాకృష్ణన్‌గారిని ప్రత్యేకాలంకృతమైన పందిరిలోనికి తీసుకువెళ్లారు కార్పొరేటర్లను డాక్టర్ రాధాకృష్ణన్‌గారికి పరిచయం చేసిన తరువాత, చైర్మన్ వరసింహారావుగారు పౌరుల తరపున డాక్టర్ రాధాకృష్ణన్‌గారికి సమ్మాన పత్రం సమర్పించారు

రాధాకృష్ణన్ జవాబు

ఆ సమ్మానపత్రానికి జవాబు చెపుతూ డాక్టర్ రాధాకృష్ణన్‌గారు ఇంకా యిలా చెప్పారు

"ఆంధ్రులలో బహు నాయకత్వం గురించి మీరు నాకు సమర్పించిన సమ్మానపత్రంలో ప్రస్తావించారు ప్రజలు పౌష్టిక వికాసానికి స్వస్తి చెబితే చేగాని పరస్పర సహకారం పెంపొందాలి స్థానిక సంస్థలలో కూడా యీ బహునాయకత్వ దృష్టి లో అనేక చెరువులు కలిగినవి ఇంతన్నవిషయాలలోనే మనం చక్కటి కృషి చేయలేకపోతే రంగాలలో మనం ఏవిధంగా వృద్ధి చెందగలము? తాత్వికదృక్పథ, రాజకీయాలకు విభిన్నమైన ధర్మమన దృష్టిగల్గిన వాదోపవాదాలు లేవు ఏమీలేదు మానవుడు కర్మ చెయ్యాలి ఉపనిషత్తులు చెబుతున్నవి

"మన నాగరికతకు సంస్కృతికి వారులైన ఆదర్శాల ననుసరించి మనుకోవలసిన బాధ్యత రాజకీయ నాయకులమీదున్నది యోగ శాంతిని రించికూడా సమ్మానపత్రంలో మీరు ప్రస్తావించారు మనకు స్వరాజ్యం చ్చినతరువాత యీ అయిదేండ్లలో రాజకీయవ్యవహారాలలో మనం ఏమి సాధించినా, ఏమి సాధించకపోయినా దేశీయుల ఆదేశాలకు చెప్పచేతలకు నుగాక సత్యపథంలో వ్యవహరించం వల్ల అంతర్జాతీయ రంగంలో రత దేశంయొక్క కీర్తి ప్రతిష్ఠలు మనుమడించినవని నేను గట్టిగా పుకున్నాను

"ప్రజల సంస్కృతిని, సత్సంప్రదాయాలను కించపరిచే పనులన్నింటిని పురపాలకసంఘాలు నిర్లక్ష్యం చేయాలి ప్రతి రుడు తన ఇంటయందున్న ప్రాంతాన్ని శుభ్రంగా వుంచుకోవలసిన ధ్యత పౌరులమీద వున్నది సమ్మాన తాలను ప్రవచించే ఆదర్శాలనుబట్టి రికి ఘనతరాలు మనం సాధించిన త్కృష్టతలను బట్టే మనకు ఘనత స్తుంది

శ్రీ కాళీపట్నం వరసింహమూర్తి రి కృతజ్ఞతాభివందనలతో సమా శ సమాప్తమయింది

'మానవాభ్యుదయానికి కృషి చెయ్యండి'

స్థానిక న్యాయవాదుల సంఘం గ సమర్పించిన సమ్మాన పత్రానికి మాధానం చెబుతూ డాక్టరు రాధాష్ణ యిలా అన్నారు

"రాజ్యాంగంలోని పౌరుల స్వాత్యాలకు భారతీయ సత్సంప్రదాయాను దృష్టిలో పెట్టుకుని న్యాయవాలు కృషిచెయ్యాలి మానవాభ్యుదయ దృష్టితో దేశ శ్రేయస్సుకు న్యాయవాదులు కృషిచెయ్యాలి ఇతవృత్తులలో వలెనే న్యాయవాదవృత్తిలో కూడా కనిపించే వృత్తిలాభాలకు కాదు లోబడరాదు, న్యాయవాదుల సంఘాధ్యక్షుడు శ్రీ వి కృష్ణారావుగారు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు

మన ఋషులను ఆదర్శంగా తీసుకొని కృషిచెయ్యండి'

బందరు హిందూ కాలేజి పాలక సంఘ అధ్యక్షులు డాక్టరు కె దక్షిణామూర్తిగారు సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానం చెబుతూ డాక్టరు రాధాకృష్ణ యిలా ఉద్బోధించారు

"మీ అందరిమధ్యకు రావడం నాకు చాలా సంతోషంగా వున్నది ఇదివరకు నేనిక్కడి వచ్చినప్పటికంటే పరిస్థితులు చాలా అభివృద్ధి చెందినట్టు మీ లోగడ చేసిన అనేక వృత్తులను గురించి మీ సమ్మానపత్రంలో ప్రస్తావించారు ఇవన్నీ వేర్వేరు వృత్తులుగా బయటికికనిపించినా, మన సత్తివి దృష్ట్యా చూస్తే ఆచార్యపదవి, విద్యావేత్తపదవి రాయబారి ఉద్యోగం, ఉపాధ్యక్షుడి పదవులకు తేడా కనిపించదు వాటన్నింటికి ఒకే రకమైన మన సత్తత్వం కలవారు పనికివస్తారు ఇవన్నీకానికి సంబంధించిన కార్యక్రమాలలో పని చేయడ మనవసరమని కొందరు తాత్త్రికులు విద్యార్థులంటూ యుంటారు కానీ, వారి ఆశయం సంఘాన్ని నూర్చడమే అయినప్పుడు పాఠ్యక్రమాలలోపాల్గొనడం చాలాఅవసరం ప్రపంచాన్ని మార్చడానికి సాంఘిక పరిణామాలు ముఖ్యసాధనాలు

"ఉపనిషత్తులవాటి ఋషులయితే నేమి, బుద్ధుడు, కార్లమార్క్సు మొదలయినవారయితే నేమి, నిజంగా సంఘాన్ని పునరుద్ధరించాలని ఆకాంక్షించారుగనుకనిస్సంగత్వం అలవరచుకొని సంఘం మారడానికి అవసరమైన ప్రబోధాలు చేశారు, నిస్సంగత్వం అలవరచుకుని సాంఘికాభ్యున్నతికి కృషిచేశారు జాతీయరంగంలో పయిలేనేమి, అంతర్జాతీయరంగంలో పయిలేనేమి, యుద్ధకాలంలోగాని, శాంతి కాలంలోగాని, ఆ యా సంఘటనలను విడివిడిగా నిర్లిప్తతతో నిష్కామంగా వ్యవహరించడం అలవరచుకోవాలి

"ఈ విషయంలోనే భారతదేశం ఇప్పుడు పెద్దప్రభుత్వాలు నార్జించింది భయాందోళనలలో పీడించబడుతున్న మానవజాతికి మనం కొంత విశ్రాంతిని సాధించాం ప్రస్తుతకాలంలో ప్రపంచంలో ఏదేశము విడిగాలేదు దేశాలన్నీకలిసి ఆటుపర్వతానికంటే కొండమోలేక ఇటుశాంత్యధ్యుదయాలతో తులతూగడమో జరుగవలసివున్నది కనుక మన మందరం సహనం అలవరచుకోవాలి విభిన్న మన సత్తత్వాల వారి మధ్యసంఘర్షణ అనవసరం ఎక్కడికక్కడ పద్ధతుకు పోవడం అవసరం అయితే ప్రపంచమంతటా ఏకీభావం నెలకొనడమే నేటి ఎన్నటికీ సాధించబడని ఆదర్శమే మానవ అంతస్థులలో ఒకరినొకరు అర్థం చేసుకోవడం, పద్ధతుకుపోవడం చాలా అవసరం దేవదానవులకు సంఘర్షణ ఎందుకు జరిగింది? వారందరు అనంతాత్మయగు ఈశ్వరుని సంతానమేనని గ్రహించగలిగితే యీ ప్రపంచంలో నాగరికులకు అనాగరికులకూ కూడా యుద్ధం సంఘర్షణ మొదలయినవి అవసరమే కాగలవు

"మన హృదంతరాళాలలో నిద్రాణంగనున్న దివ్యశక్తిని మైవున్న కొన్ని సత్యాలను మనం పరిగ్రహించి అర్థం చేసుకోవడం వల్లనే మనకు కొందరి పట్ల వైరభావం కలుగుతుంది సర్వత్రా పర్వమానవులలో వ్యాపించివున్న సత్యాన్ని అర్థం చేసుకునే అవకాశం లేదనడం అనంతిపత్యంలో విశ్వాసం లేకపోవడమే అవుతుంది మనచరిత్ర ప్రారంభమైన రోజుల నుంచి మనమందరం ఒక దేశంలోని పౌరులవలెనే వ్యవహరించాం ఒకే ముద్దగా చేయబడిన ఏకగ్రపంచంగాక సమన్వయ సూత్రం ఆధారం చేసుకుని అందరూ సుఖంగా వుండే ప్రపంచాన్ని పాధించడమే మన ఆశయం

"అటు అంతర్జాతీయ రంగంలోగాని, ఇటు దేశీయ వ్యవహారాలలోగాని మనం ఏ నొక్కాయకుని నియంతృత్వపు టాదేశాలకుగాని లేదా ఏ ఒక్కవర్గంయొక్క ఆదేశాలకుగాని తలవొగ్గలేదు సత్యిపథంలో మనం కృషిచేస్తున్నాం ఇక మనదేశంలో అనేకమార్పులు వస్తున్నవి రాజకీయంగా నిర్దిష్టమైన ప్రజాస్వామ్యాన్ని సాంఘిక ఆర్థికరంగాలలో చొప్పించెయ్యడానికి మనం కృషిచెయ్యాలి ఈ ఆశయసాధనకు దేశంలోని యువకుల సహకారం అవసరం

"క్రమశిక్షణ, సంయమనం అనేవి లేకపోతే ప్రతిదీ యదాయదవైపోతుంది స్వానుభవంవల్ల విద్యార్థుల హృదయాలు నిశ్చలమైనవి అయితే కొందరు స్వార్థపరులు తమ స్వార్థాశయాల సాధనకై విద్యార్థుల శక్తి సామర్థ్యాలను దురోపయోగం చేసుకునే ప్రమాద మొకటున్నది అటువంటి సందర్భాలలో కేవలం క్రమశిక్షణ ఒకటే పని చెయ్యగలదు వివేకంతో వివిధ సమస్యలను అర్థం చేసుకుని, ఆయా విద్యార్థుల నైతిక ప్రతిపత్తిని పెంపొందించెయ్యడానికి కృషిచెయ్యాలి ఆత్మాన్నత్యింకంటేగొప్పదేదీ లేదు

"అజ్ఞానాన్ని నిర్మూలించి వివేకం అలవరచుకోవడం విద్యార్థుల కీర్తిగా చాలా అవసరం అనిపించగానే నేటి సవాలును వారు ఎదుర్కొనగలరు" శ్రీ బుట్టా బాలకృష్ణశాస్త్రి గారి కృతజ్ఞతాభివందనాలతో సభా వేశం పరిసమాప్తమయింది (స్వ వి)

ప్రజాశ్రేయస్సుదృష్ట్యా కేంద్రం మద్రాస్‌నుప్రత్యేకరాష్ట్రంచేయుచు

దానివిషయమై వాదోపవాదాలు కూడదని

బందరు పౌరసన్మానంలో విద్యామంత్రి ఉద్బోధ

బందరు, జనవరి 4 "ప్రజాస్వామిక పద్ధతులలో సాంస్కృతిక అభ్యుదయం సాధించే నిమిత్తం తమకు భాషాధారక రాష్ట్రాన్ననుసరించి ప్రత్యేక రాష్ట్రంకావాలని ఆంధ్రులు గత 40 సంవత్సరాలమంచి ఆందోళన సాగించారు ఇప్పుడు ఆంధ్రరాష్ట్ర మేర్పడనున్నది దేశమంతటికి శ్రేయస్సును దృష్టిలోపెట్టుకుని తుదకు మద్రాసును ప్రత్యేక రాష్ట్రంగా ప్రభుత్వం చేయవచ్చు ఇప్పుడు ఈ సమస్యను గురించి అనవసరంగా వాదోపవాదాలు లేవదీస్తే ఆంధ్రరాష్ట్రం ఇంకా కొంతకాలంపాటు వాయిదాపడే ప్రమాదమొకటున్నది" మదరాసువిద్యామంత్రి ఎం వి కృష్ణారావుగారి నేడిక్కడ బందరు పురపాలక సంఘంవారు సమర్పించిన సమ్మాన పత్రానికి సమాధానంగా చెప్పారు బందరు పౌరుల తరపున చైర్మన్ శ్రీ కె వరసింహారావుగారు మంత్రిగారికి సమ్మానపత్రం సమర్పించారు

ప్రాథమికవిద్యకు పురపాలక సంఘం ఆదాయంలో చాలా భాగం ఖర్చవుతున్నదనీ, పురపాలక సంఘాలు ఉపాధ్యాయులకు ప్రభుత్వపు నిబంధనల ప్రకారం కరువుభృత్యి మివ్వాలని ప్రభుత్వం ఒత్తిడిచేస్తున్న విషయం పురపాలక సంఘాలకు చాలా కష్టంగా వున్నదనీ, ఆ విధంగా కరువుభృత్యాలివ్వడానికి కొన్ని పురపాలక సంఘాలకు వీలుపడకపోతే తాను సహాయం చేయగలదని లోగడ స్పష్టంగా వాగ్దానంచేసినదనీ, తమ పురపాలక సంఘం ఇప్పుడు తారురోడ్లు నిర్మాణం తలపెట్టనందువల్ల ఉపాధ్యాయులకు కరువుభృత్యాలివ్వడానికి ప్రభుత్వం సహాయంచెయ్యాలని ఆ సమ్మాన పత్రంలో వున్నది

మంత్రి కృష్ణారావుగారు తమ సమాధానంలో ఇలా అన్నారు

అందరితోబాటు మన రిపబ్లిక్ వైస్ ప్రెసిడెంటు డాక్టరు రాధాకృష్ణన్‌గారికి స్వాగతం చెప్పడానికే వేనుకూడా యిక్కడికి వచ్చాను బందరు చాలా గొప్పపట్టణం శ్రీయుతులు కోపల్లి హనుమంతరావు, మట్నూరు కృష్ణారావు డాక్టరు పట్టాభి ప్రభృతులను గన్న భూమియిది వైజ్ఞానిక రంగంలో బందరు పట్టణం ప్రథమస్థానం అలంకరించింది అనేకమంది ప్రముఖ నాయకులు ఇక్కడ తయారయినారు శిక్షితులై దేశసేవ చెయ్యాలని నాకోరిక

"తమ సంస్కృతి ప్రజాస్వామిక సంప్రదాయాలను అభివృద్ధి చేసుకు వెళుదుకై తమకు ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆంధ్రులు గతిలో సుమారు 40 సంవత్సరాలపాటు ఉద్యమం సాగించారు భాషాధారక రాష్ట్రం విభజన ఈ ఆశయ సిద్ధికి రాజబాట

"ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంలో ముక్కోటి ఆంధ్రులు కలిసి మెలిసి వ్యవహరించగలరు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర మేర్పరచాలనే నిర్ణయం శ్రీరాములుగారి నిర్యాణానికి ముందే తీసుకొన బడింది అయితే ఆ విషయమై చేయబడిన ప్రకటన మాత్రం ఆలస్యం కావడంవల్ల శ్రీరాములుగారు ఆత్మబలిదానం చేయవలసి వచ్చింది

మద్రాసు సమస్య

"మద్రాసు నగరంతో నిమిత్తం లేకుండా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర మేర్పరచాలని నిర్ణయించబడింది ఈ నిర్ణయాన్ని ప్రజలలో ఎక్కువమంది ఆమోదిస్తున్నారంటే మనం ఒక రాజీ పద్ధతికి సిద్ధంగా వున్నామని అర్థం

"మద్రాసు నగర సమస్యను దానికి సంబంధించిన విషయాలన్నింటిని పరిశీలించి మున్ముందు పరిష్కరించవలసి వున్నది దేశశ్రేయస్సు దృష్ట్యా మద్రాసు నగరాన్ని ప్రభుత్వం ప్రత్యేకరాష్ట్రంగా చేయవచ్చునని విషయం స్పష్టమౌతున్నది ఇప్పుడు మాత్రం మద్రాసునగర విషయంలో వాదోపవాదాలు, హక్కుల ప్రస్తావన ప్రారంభిస్తే ఆంధ్రరాష్ట్రం ఇంకా కొంతకాలం వాయిదాపడుతుందేమో? కనుక వాటన్నింటికి మనం స్వస్తి చెప్పాలి

"అటు అంతర్జాతీయ రంగంలోగాని, ఇటు దేశీయ వ్యవహారాలలోగాని మనం ఏ నొక్కాయకుని నియంతృత్వపు టాదేశాలకుగాని లేదా ఏ ఒక్కవర్గంయొక్క ఆదేశాలకుగాని తలవొగ్గలేదు సత్యిపథంలో మనం కృషిచేస్తున్నాం ఇక మనదేశంలో అనేకమార్పులు వస్తున్నవి రాజకీయంగా నిర్దిష్టంచి ప్రజాస్వామ్యాన్ని సాంఘిక ఆర్థికరంగాలలో చొప్పించెయ్యడానికి మనం కృషిచెయ్యాలి ఈ ఆశయసాధనకు దేశంలోని యువకుల సహకారం అవసరం

"మనశిక్షణ, సంయమనం అనేవి లేకపోతే ప్రతిదీ యదాయదవైపోతుంది స్వానుభవంవల్ల విద్యార్థుల హృదయాలు నిశ్చలమైనవి అయితే కొందరు స్వార్థపరులు తమ స్వార్థాశయాల సాధనకై విద్యార్థుల శక్తి సామర్థ్యాలను దురోపయోగం చేసుకునే ప్రమాద మొకటున్నది అటువంటి సందర్భాలలో కేవలం క్రమశిక్షణ ఒకటే పని చెయ్యగలదు వివేకంతో వివిధ సమస్యలను అర్థం చేసుకుని, ఆయా విద్యార్థుల నైతిక ప్రతిపత్తిని పెంపొందించెయ్యడానికి కృషిచెయ్యాలి ఆత్మాన్నత్యింకంటేగొప్పదేదీ లేదు

"అజ్ఞానాన్ని నిర్మూలించి వివేకం అలవరచుకోవడం విద్యార్థుల కీర్తిగా చాలా అవసరం అనిపించగానే నేటి సవాలును వారు ఎదుర్కొనగలరు" శ్రీ బుట్టా బాలకృష్ణశాస్త్రి గారి కృతజ్ఞతాభివందనాలతో సభా వేశం పరిసమాప్తమయింది (స్వ వి)

కేంద్రమంత్రి గిరిగారులు కృషి చేస్తున్నారు

"పరస్పర సుహృద్భావ వాతావరణంలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి తోడ్పడండి పోతే ప్రాథమిక విద్య చాలా ముఖ్యమైన సమస్య దీన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తూనే వున్నది ఇంకా కొంతకాలంహాయిగానే ఆ సమస్య పరిష్కారం కాదు"

ఆర్థిక ఇబ్బంది

బందరు పురమందిరంలో జరిగిన సమావేశంలో బందరు ఉపాధ్యాయ సంఘంవారు మంత్రి కృష్ణారావుగారికొక విజ్ఞాపనపత్రం సమర్పించారు తీరా ఎక్కువచేసే తమ దిగుళ్లను తొలగిస్తే ఉపాధ్యాయులుగా తమ ధర్మాన్ని తాము సక్రమంగా నిర్వర్తించే అవకాశ మేర్పడగలదని ఆ విజ్ఞాప పత్రంలో ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

త్వరలో సవ్యాంధ్రరాష్ట్ర అవతరింపగలదనీ, ఉపాధ్యాయులు పరిస్థితులు ఉండవలసిన విధంగా లేనిమాట నిజమేనని, ప్రభుత్వానికి వారిపట్ల సానుభూతి వున్నా డబ్బులేనందువల్ల తగినంత సహాయం చెయ్యలేకపోతున్నదనీ, త్రొత్తరాష్ట్రాలను తాను మంత్రిగా వున్నా లేకపోయినా ఉపాధ్యాయుల అభ్యున్నతికి తప్పక కృషిచెయ్యగలననీ మంత్రిగారు ఉపాధ్యాయులకు సమాధానం చెప్పారు స్వ వి

రాధాకృష్ణ, శ్రీప్రకాశప్రభృతులకు విశాఖపట్నంలో స్వాగతం

వాల్తేరు, జనవరి 5 ఆంధ్ర విశ్వకళా పరిషత్తు రజతోత్సవాలలో పాల్గొనే నిమిత్తం ఈ వేళ ఉదయం ఇక్కడికి ఇండియా రిపబ్లిక్ వైస్ ప్రెసిడెంటు డాక్టరు రాధాకృష్ణన్‌గారు వచ్చారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి ఎస్ కృష్ణ, విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ టి కుమారస్వామి వైస్ ఛాన్సలర్ భావోతి రావుగారలు స్టేషనులో ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతమిచ్చారు డాక్టర్ రాధాకృష్ణన్‌గారు లక్ష్మీ హోటలులో విడిది దిగారు. ఈ వేళ సాయంకాలం జరుగనున్న విశ్వవిద్యాలయం స్నాతకోత్సవాలకు ఆయన అధ్యక్షత వహించగలరు

విశాఖపట్టణం, జనవరి 4 ఆంధ్ర విశ్వకళాపరిషత్తు రజతోత్సవాలలో పాల్గొనే నిమిత్తం మద్రాసురాష్ట్ర గవర్నరు, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఛాన్సలరుఅయిన శ్రీ ప్రకాశ్ గారు, ఆర్థికమంత్రి సి సుబ్రహ్మణ్యంగారు, ఈ వేళ పాయంకాలం ఇక్కడికి వచ్చారు

అదేరైలులో హైదరాబాదు ముఖ్యమంత్రి శ్రీ బి రామకృష్ణారావుగారు కూడా యిక్కడికి వచ్చారు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రోఛాన్సలరు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నెల్లూరు నుంచి ఈ వేళ ఇక్కడికి వచ్చారు

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి ఎస్ కృష్ణ జిల్లాకలక్టరు శ్రీ వి కె రావు పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె ఆర్ సంబియార్, హిందుస్థాన్ నాకా నిర్మాణకేంద్రానికి చెందిన శ్రీ ఆర్ ఎల్ గుప్త, చైర్మన్ శ్రీ ఎ వి భానాజీరావుగారలు ఈ ప్రముఖ అతిథులందరికీ ప్లాటుఫారంమీద ఘనమైన స్వాగతమిచ్చారు

స్టేషనువద్ద సమావేశమై తనను అభినందించిన ప్రజలకు గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు ప్రత్యభివందనం చేశారు వెంటనే ఆయన తన మామగారు శ్రీ బాబు గోవిందదాసుగారి బంగాళా అయిన పంచవటిని సందర్శించారు అక్కడి పురోహితులు వారికి వేదోక్తంగా స్వాగతం చెప్పారు గవర్నర్ శ్రీ ప్రకాశ్ గారు తన బాల్యంలోకొంతకాలమిచ్చట గడిపారు ఆ నాటి అనుభవాలను ఆయన గుర్తుచేసుకున్నారు తన మామగారి సేవకులలో ఒక వయోవృద్ధుని కుమారునికి పురోహితులకు ఆయన బహుమతులు పంచిపెట్టారు.

తదనంతరం రామకృష్ణ మిషన్ వారు గవర్నరుగారికి స్వాగతమిచ్చారు స్వామి సర్వగతానందగారు రామకృష్ణ మిషన్‌వారి కార్యక్రమాలలో చాలా సహాయం చేసిన శ్రీ కె ఎస్ దత్తాగారిని గవర్నరుగారితో పరిచయం కలుగచేశారు

తరువాత గవర్నరుగారు తన చిరకాల మిత్రులు దివాన్ బహదూర్ డి శ్రీరామశాస్త్రిగారింటికి వెళ్ళి ఆయనను చుచివచ్చారు శ్రీ శాస్త్రిగారు కొంతకాలంనుంచి అస్వస్థతగా వున్నారు (స్వ వి)

మద్రాసు, జనవరి 5 రెడ్‌హిల్స్ నీటిమట్టం నేడు 45.76 అడుగులు నిన్న 45.71 అడుగులు చోడవరం చెరువునుండి నీరు వదలబడుతున్నది ఇప్పుడు దిగువప్రాంతాలకు రోజుకు 8 అడుగుల నీటిప్రవాహం వున్నది

వాణిజ్యదృష్టితోగాక విజ్ఞానాభివృద్ధికి ఇతోధికంగాకృషిచేయండి

ఆంధ్రసైంటిఫిక్ కంపెనీరజతోత్సవంలోడాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధ

బందరు, జనవరి 4 "కేవలం తాత్వికాభ్యుదయాలకే గాక శాస్త్రవిజ్ఞానాభివృద్ధికి కూడా మన పూర్వీకులు ప్రసిద్ధిచెందారు తటుపరువాత పరదేశీయుల పరిపాలనలో మన విజ్ఞానికాభివృద్ధి కొంతకాలంపాటు మరుగుపడింది శాస్త్రవిజ్ఞానం వ్యవసాయాభివృద్ధికి ఎంతవరకు వినియోగపడుతుందో అంతవరకు ఒక దేశం అభివృద్ధి చెందుతుంది" అని ఇండియా రిపబ్లిక్ వైస్ ప్రెసిడెంట్ డాక్టరు ఎస్ రాధాకృష్ణన్‌గారు ఈ వేళ ఇక్కడ అన్నారు ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ రజతోత్సవాల సందర్భంలో తనకు సమర్పింపబడిన సమ్మాన పత్రానికి సమాధానం చెపుతూ శాస్త్రవిజ్ఞానాభివృద్ధికి మూఢనమ్మకాలు మొదలయినవి పుండుకూడదని, ఈ యుగంలో మతిము, తాత్విక దృక్పథాలు కూడా, శాస్త్రీయ దృక్పథంతో కృషిచెయవలసి అవసరమున్నదనీ, ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ ఆశయము దృష్టిలోపెట్టుకుని కృషి చేస్తున్నట్లు తను గుర్తించానని, వాణిజ్యదృష్టితోగాక జ్ఞానాభివృద్ధి దృష్టితో ఈ సంస్థ ఇతోధికంగా కృషి చేయగలదని తాను నమ్ముతున్నానని డాక్టర్ రాధాకృష్ణన్ గారు ఉద్ఘాటించారు

ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ ఆవరణలో ఈ ఉత్సవం జరిగింది ఆ సంస్థ పాలకవర్గం అధ్యక్షులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు (నిన్న ఈ ఉత్సవాలను గురించి ప్రకటించే సందర్భంలో శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి నివేదికను ప్రకటిస్తూ ఆయన పేరుకు బదులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి పేరు పొరబాటుగా ప్రకటితమయినందుకు విచారిస్తున్నాం)

శ్రీమతి బుర్రకూటూరి సూర్యకుమారి వందేమాతరం జాతీయ గీతంతో ఉత్సవం ప్రారంభమయింది కంపెనీ డైరెక్టర్ల తరపున శ్రీ చల్లపల్లి జమీందారుగారు స్వాగతోపన్యాసం చదివారు ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీవారు తయారుచేసిన ఎలిస్కోపు కొక దానిని డాక్టరు రాధాకృష్ణన్ గారికి బహూకరించారు డైరెక్టర్ల నివేదికను సమర్పించిన తరువాత శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ వ్యవస్థాపకులు శ్రీ ఎ ఆర్, మూర్తిగారికి సమర్పించిన సంస్మరణ సమస్కృతులను విన్నవే ప్రకటించాం ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ పనివారల సంఘంవారుకూడా డాక్టర్ రాధాకృష్ణన్‌గారికొక సమ్మానపత్రం సమర్పించారు

డాక్టర్ పట్టాభి, డాక్టర్ సి వి రామన్, భిట్నాగర్, మావలంకర్, మణ్ముగంచెట్టి ప్రభృతులు పంపించిన సభాభివందనాలను చదివి వినిపించారు

మద్రాసు విద్యాశాఖ మంత్రి డాక్టరు ఎమ్ వి కృష్ణారావు గారు వైజ్ఞానిక ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ శ్రీ కే॥ శే॥ ఎ రామమూర్తిగారి కృషిని ప్రశంసించారు ఈ సంస్థకు మద్రాసుప్రభుత్వ సహాయం ఎప్పుడు లభించగలదనికూడా మంత్రి కృష్ణారావుగారు ఈసందర్భంలో అన్నారు శ్రీయుతులు పి గోవిందకృష్ణయ్య, పి ఎన్ నారాయణ ప్రభృతులు ప్రసంగించిన తరువాత శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి కృతజ్ఞతాభివందనాలతో సమావేశం సమాప్తమయింది (స్వ వి)

మదరాసు, జనవరి 5 ఇవ్వాళ ఉదయం సెక్రటేరియట్ వద్ద పోలీసు సిబ్బందితో దోయేసులు ముఖ్యమంత్రి కలుసుకొని పోలీసులు తమకు తీసుకొనుటకు నిరాకరించిన ఫలితముగ ఏర్పడిన పరిస్థితిని పరిశీలించారు సమావేశంలో హోంశాఖ కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి ఐ పి యస్, చీఫ్‌కార్యదర్శి శ్రీ కె రామునిమీనన్ ఐ పి ఎస్ ఇన్‌స్పెక్టరు జనరలు శ్రీ పి దేవసహాయం మొదలగు ఉద్యోగులు పాల్గొన్నారు

వాంచూ విచారణ : ప్రభుత్వ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

అధికారపూర్వకముగా ఏమీ రాలేదనీ అయితే విచారణాంశములను వారివెంటనే తీసుకొని వస్తున్నామే మో తమకు తెలియదన్నారు. ఛీఫ్ కార్యదర్శి పత్రికల వార్తలనుబట్టి వారు ఈ పాటికి మదరాసుకు బయలుదేరి వుండాలని చెప్పారు

వారికి ఈ విచారణ సందర్భంలో ఎల్లాంటి సహాయం కావాలో, ఏబ్బంది సహాయం ఏమి కావాలో, వారికి తోడ్పడేందుకు మంత్రుల స్థాయిలో ఎవరైనా వుండేది లేనిదీ మొదలగు విషయాలన్నీ, వ్యా॥ వాంచూవచ్చిన తరువాతగాని తేలవని ఛీఫ్ కార్యదర్శి అన్నారు

నగరన్యాయవాదుల చర్చలు

మదరాసు, జనవరి 5 నగరంలోని కొంతమంది ప్రముఖన్యాయవాదులు సర్ సి పి రామస్వామిఅయ్యర్ ఇంటివద్ద సమావేశమై ఆంధ్రరాష్ట్ర నిర్మాణము తత్సంబంధమైన న్యాయసంబంధమైన చిక్కులను గురించి వ్యా॥ వాంచూ విచారణ గురించి చర్చించారు

సర్ సి పి రామస్వామిఅయ్యర్ సర్ ఎస్ వరదాచారి, శ్రీ టి ఆర్ వెంకట్రామశాస్త్రి శ్రీ కె రాజా అయ్యర్, ఎస్ ముత్తయ్యచెట్టియార్ శ్రీ కె బాలసుబ్రహ్మణ్యం అయ్యర్, శ్రీ లక్కప్పరాయ్ చర్చలలో పాల్గొన్నారు తమిళనాడు కాంగ్రెసు ఉపసంఘాధ్యక్షులు శ్రీ టి చంగల్వరాయన్, శ్రీ యం భక్తవత్సలం, శ్రీ రామముత్తయ్యచెట్టియార్ కూడ హాజరయ్యారు

పోలీస్ అధికారి ఇంట చోరీకి యత్నం

కర్నూలులో సంఘటన

కర్నూలు, జనవరి 5 శనివారం నాటి పత్రికలు స్థానికజిల్లా పోలీసు సూపరింటెండెంటుగారి బంగాళాలో దొంగతనానికి ప్రయత్నం జరిగిందని ఎక్కడికో క్యాంపుకు వెళ్ళి కూడా విడిలో పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి రామానుజంగారు, తన ఆర్డర్లీతో బంగాళా పైఅంతస్థులోకి వెళ్లగా తన పక్కన చుట్టుకొలుస్తున్న ఒక వ్యక్తిని చూచి ఆయన ఆశ్చర్య పడ్డారట వెంటనే వారు ఆవ్యక్తిని టౌన్ పోలీసువారికి అప్పగించారు కర్నూలులోలోగడ కానిస్టేబులుగా పని చేసిన ఒక వయోవృద్ధుని కుమారుడనికూడ తేలినదనీ, అతని పేరు గులాబ్ సింగనీ తెలుస్తున్నది

కర్నూలు పోలీసు వారతనిని అరెస్టుచేసి యీవాళ అతనిని స్థానిక మేజస్ట్రేటు కోర్టులో హాజరు పరచారు మేజస్ట్రేటుగారు ఈ విషయం దర్యాప్తుజరిగే వరకు పదిరోజులు అతన్ని రిమాండులో వుంచవలసిందిగా ఆజ్ఞిస్తూ తీర్పు ఇచ్చారు (స్వ వి)

గుంటూరులో దొమ్మీ

ఒకరి మరణం, ముగ్గురికి గాయాలు

గుంటూరు, జనవరి 5 ఈ పట్టణంలోని స్థంభాలగరువు వార్డుకు చెందిన భార్గవిపేటలో నిన్నరాత్రి ఎనిమిది గంటలకు కూరిమజులు లోని రెండు పార్టీలమధ్య జరిగిన దొమ్మీ ఫలితంగా మందలపర్తి అనే కోటయ్య మరణించాడు, ఒకస్త్రీతోసహా మరి ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు

ఇటీవల పురపాలక సంఘం ఎన్నికలు జరిగిన తరువాత ఈ రెండు పార్టీల మధ్య వైమనస్యాలు ఇంకా రెక్కుడుకయినవనీ క్రిందటిరాత్రి కలహం విషమించిందనీ ఇప్పుడు మరణించిన వ్యక్తియొక్క కుమారుణ్ణి రెండో పార్టీవారు కొట్టపోయినవారనీ అంతటితో దొమ్మీ ప్రారంభమయిందనీ తెలుస్తున్నది

గాయపడి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న వారిపేర్లిని శ్రీ మందల బాలకోటయ్య, శ్రీ మొండి లోకల జాన్, ఆయనభార్య కోటమ్మగారలు ఈ విషయం తెలియగానే పోలీసువారు అక్కడికి బయ్యి శాంతి నెలకొ

రాష్ట్ర ప్రభుత్వంపై సబ్ మేజస్ట్రేటు దావా

కారణాలు చూపకుండా ఉద్యోగంనుండి తొలగింపు

చెన్నపురి, జనవరి 5 : మద్రాసు పబ్లిక్ కమీషన్‌వారు, కార్యనిర్వాహకశాఖనుండి న్యాయశాఖను విభజించే స్కీము ప్రకారం, బందరులో న్యాయవాదిగా పనిచేయుచున్న శ్రీ మీనాక్షి వెంకటేశ్వరరావుగారిని 1953 వ సంవత్సరము మార్చి నెలలో సబ్ మేజస్ట్రేటుగా నిలబెట్టి చేశారు నెలబెట్టేసినవారిలో ప్రథముడుగా అయిన నెలబెట్టబడినవారు మంచిరాబడికల్గుతున్న న్యాయవాది వృత్తిని వదలి కొత్త ఉద్యోగాన్ని స్వీకరించారు మద్రాసు హైకోర్టువారి అదేశంప్రకారం బందరులో మ్రైనింగ్ పొందిన తరువాత, నెల్లూరులో ఎడిషినల్ సబ్ మేజస్ట్రేటుగా నియమింపబడ్డారు కి 6-6-52 తేదీ నుండి కి 9-7-52 తేదీ వరకు, సబ్ మేజస్ట్రేటుగా పనిచేశారు తరువాత మేజస్ట్రేటులుగా నియమింపబడినవారి జాబితానుండి అకస్మాత్తుగా తొలగింపబడినవిధిగా మద్రాసు ప్రభుత్వంవారు ఆదేశించినారని శ్రీ వెంకటేశ్వరరావుగారికి కి 20 కి 52 వ తేదీన హైకోర్టువారు తెలియజేసినారు. వారిని ఉద్యోగంనుండి తొలగించడానికి కారణాలు ఏమి తెలియపర్చలేదు. వారిమీద, శ్రీ వెంకటేశ్వరరావుగారు మద్రాసు ప్రభుత్వంవారి అర్జీలు చెల్లనేరదని, వారికి అటువంటి అధికారంలేదని ప్రభుత్వంపైమద్రాసు హైకోర్టులో దావా వేసినట్లు తెలియుచున్నది.

కొప్పు

సరసమైన నిబంధనలతో అప్పు కావలసిన మాకు ఇంగ్లీషులో వ్రాయండి: Shri W C Arora, Post Box No. 2731, Bombay-2.

మదనకామేశ్వరలేహ్యం

ఇది మేహములు, నిస్సత్తువ, అశక్తత్వము, అతిమూత్రము, మొదలగు బాధలు తొలగించి, మంచి బలమును వీర్యబలత్వమును కలిగించుటలో అద్భుతమైనది కి డబ్బీలు దాదాపు 20 తులముల డబ్బీ రు 3 పోస్టేజి ప్రత్యేకము

ఏ. సి ఏ అండ్ కంపెనీ,
ఆయుర్వేదవనమూలిక పెరియపాళెం
(నెల్లూరుజిల్లా)

దినమంతా తాజాగా వుండుటకు

కేరళసోప్ ఇన్‌స్టిట్యూట్, కోజికోడ్
డిపార్టుమెంటు ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు
మద్రాసు వారి వక్క డివిజన్
sistas KS 25

బలహీనమా?

కోలు కొనుటకు సేవించండి

ఆల్బో-సాంగు

మూడు విధములా గుణమిచ్చు అద్భుతమైన టానిక్కు

- రక్తమును అభివృద్ధి పరుచును
- అద్భుతమయిన శక్తి నిచ్చును
- ఆకలి చక్కగా పరచును

"ఆల్బో-సాంగ్"
ఎన్నుకు పెట్టబడి
అనుదినాభోజనమునకు
గాత్రపుష్టి ఉపకరము

PRICE
Rs 1/12
" 3/-
" 7/-

J. & J. DeChane
RESIDENCY ROAD
HYDERABAD DECCAN

కొత్తరకంపైర్లు అభివృద్ధికి పరిశోధనలు

పంటలు హెచ్చించడానికి డా॥ పార్థసారథి సూచన

లక్నో, జనవరి 5: భారత వైజ్ఞానిక మహాసభ వ్యవసాయశాస్త్ర విభాగానికి డా॥ ఎస్ పార్థసారథి గారు అధ్యక్షులు వహిస్తూ అమెరికా రమ్యా అస్ట్రేలియాలందువలె భారతదేశంలో కూడా కొత్తరకపు పైర్లను ప్రవేశపెట్టేటందున్న అత్యవసరమని ఉద్ఘాటించారు "నూతన ఐశ్యోత్పాదకశాస్త్రమును మనదేశంలో అభివృద్ధి చేయడం రుచితైనా అవసరము. వివిధపైర్లను పెంచే కేంద్రాల్లో కొత్తరకపు పైర్ల విషయమై పరిశోధనచేసే సంస్థలను పెంపొందించాలి. ఇట్టి పరిశోధనలవల్ల భారతదేశంలోని స్థానికరకాలవల్ల కలిగిన పంటలకంటె 100 కి 10, 15 పంటలు హెచ్చుగా పంటలు పండినవి" అని డా॥ పార్థసారథిగారు అన్నారు.

ఇక్షుపంచదను అభివృద్ధి చేయాల్సిన అవశ్యకతి

వైద్య, పశుచికిత్సా విభాగానికి డా॥ దత్తా అధ్యక్షతన వహిస్తూ దేశిమందులపై పశు సంపదను శాస్త్రీయ పద్ధతులలో అభివృద్ధి చేయడానికి ఒక పథకం అవసరమని చెప్పతూ యిలా అన్నారు ఇట్టి పథకం వల్ల కేవలము గ్రామజనులకు లాభం కలగడం మాత్రమేగాక ఉత్తరోత్తర దేశ సౌభాగ్యం పెంపొందుతుంది యాహన్మంది ప్రజలకు ఆరోగ్యలాభం కలుగుతుంది మన పశుసంపద పరిశోధ అభివృద్ధికాకపోతే రోగాలవల్ల మరణించే పశువులనుగూర్చి, ఇట్టి మరణాలవల్ల కలుగుతున్న ఆర్థిక నష్టము మనగూర్చి లెక్కలు బహుస్వల్పంగా వున్నాయి ప్రతి సంవత్సరము దాదాపు 20 లక్షల పశువులకు అంటురోగాలు సోకుతున్నవి వీటిలో 2 లక్షలు ఇచ్చిపోతున్నవి"

పారిశ్రామిక పరిశోధన

పారిశ్రామికులు పరిశోధనాలు రక్షణగా వుండాలని, శాస్త్రజ్ఞానంవల్ల కలిగే లాభాలను వారు ఆదరణలో పెట్టాలని రాజ్యాంగిక విభాగంలో అధ్యక్షతవహిస్తూ డా॥ భానూగారు అన్నారు

"పారిశ్రామిక ఉత్పత్తి హెచ్చించడానికి ప్రవీణులతో కూడిన ప్రాంతీయ సంఘాలు వుండాలి ఈ సంఘాల్లో ప్రభుత్వంవారి ప్రవీణులు, విశ్వవిద్యాలయ ప్రవీణులు, పరిశ్రమలలో విప్రవీణులు సభ్యులుగా వుండాలి వివిధ కార్యకలాపాలను వారు సమన్వయం చేస్తూవుండాలి ఉత్పత్తి హెచ్చించి దేశాన్ని స్వయంపోషకం చేసేటందుకు యిరకముందు అవలంబించాల్సిన పారిశ్రామిక విధానానికి వారు మార్గదర్శకులుగా వుండాలి దేశం అభివృద్ధి కావాలంటే విశ్వవిద్యాలయాలు, రసాయన శాస్త్రజ్ఞులను, పరిశ్రమలలోను విద్యార్థులకు శిక్షణయివ్వాలి" అని డా॥ భానూ ప్రేరేపించారు

అంతర్జాతీయ చర్చి కౌన్సిలు

లక్నో, జనవరి 3 అంతర్జాతీయ చర్చి కౌన్సిలు కేంద్రకమిటీ సమావేశంలో ఉపన్యసిస్తూ, ఇండియా తీర్మానాన్ని చైనా తిరస్కరించినంత మాత్రాన కొరియా సమస్యా పరిష్కారానికి ఇండియా చేస్తున్న కృషి విఫలమైనట్లు కాదని, డా॥ సోల్ అన్నారు బహుశః ప్రస్తుతంలో యుద్ధాన్ని విరమించడం కన్యనిస్తులకిష్టం లేదు వుండాలనీ, ఇండియా చేస్తున్న కృషికి ధన్యవాదాలు అర్పించడం తమవిధిగా తాము భావిస్తున్నామనీ అన్నారు

అంతర్జాతీయ శిశు సహాయనిధి

న్యూఢిల్లీ, జనవరి 2 అంతర్జాతీయ శిశు సహాయనిధి డైరెక్టరు మారిన్ టేట్ ఈ వేళ యిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఈనిధిలో నుంచి యింతవరకు మొత్తం 6 కోటి మంది శిశువులకు సహాయం చేయబడిందని వెల్లడి చేశాడు ఈ నిధికి గాను ఆయా దేశాలనుంచి మొత్తం 174 మిలియన్ డాలర్లు సేకరించబడింది ఈసంస్థవల్ల ఆసియాలో ఎక్కువ సహాయం పొందుతున్న దేశం ఇండియోయే అని ఆయన అన్నారు ఈనిధివారు ఇండియాలో మాతాశిశు ఆరోగ్య పరిరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయదలచారనీ, రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వము ఈసంస్థ కార్యకలాపాలయిడ చూపుతున్న పథకారక్షిద్ధ అభినందనీయమనీ ఇండియాలోని అంతర్జాతీయ శిశు సహాయనిధి ప్రతినిధి అన్నారు

బెంగాల్‌లో నూనె గనుల అవకాశం

లక్నో, జనవరి 4: బెంగాల్‌లో చమురుగనులు దొరికే అవకాశం చాలా వున్నదనీ, ఒక కంపెనీ యీ చమురు తోడడానికి వచ్చే 5 యేండ్లలో 10 కోట్లు ఖర్చుపెట్టడానికి నిర్ణయించుకొన్నదనీ డాక్టరు కె సి ఘోష్ చెప్పుయిక్కడ అన్నారు

ఘోష్ ఖరగ్‌పూర్ లోని టెక్నాలజీకల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు కృత్రిమ పెట్రోలు ఉత్పత్తికి ప్రభుత్వం జరుపుతున్న ప్రయత్నాలకు చాలాముందుకు వెళ్లాయనికూడా ఆయన అన్నారు

కేంద్ర క్షామ విచారణ కమిటీ పర్యటన

బొంబాయి మంత్రులతో సమాలోచన

బొంబాయి, జనవరి 3 కేంద్ర ప్రభుత్వం నియమించిన క్షామవిచారణ సంఘంవారు మహారాష్ట్ర కర్నాటక ప్రాంతాలలో రెండోజిల్లాలపాటు పర్యటన జరిపి ఈ వేళ యిక్కడ ప్రభుత్వోద్యోగులతో క్షామవిచారణకు తీసుకోవలసిన చర్యలవిషయమై సమాలోచనలు ప్రారంభించారు ఈ సంప్రతింపులు బొంబాయిప్రభుత్వ రెవిన్యూ వ్యవసాయశాఖమంత్రి శ్రీ బి ఎస్ హిరే అధ్యక్షతన జరిగాయి కమీషన్ అధ్యక్షుడు ఎస్.వి రామమూర్తిగారు, క్షామవిచారణకు తీసుకోవలసిన చర్యలు ఏమిటి అనే విషయమై తాము తమ పర్యటనాక్రమంలో వివిధవర్గాల అభిప్రాయాలను సేకరించామనీ, క్షామప్రాంతాలలో ముఖ్యరకం ఇరిగేషన్ ప్రాజెక్టులను మరీ ఎక్కువ కాలం పట్టనివి అయిన జరపాలని తామా విచారణ ఫలితంగా ఒక నిర్ణయానికి వచ్చామనీ చూచించారు పొగాకులూ పొగాకు తివ్వటం, పశువులు పెట్టిందటం వంటి కొన్ని యితరచర్యలు కూడా తీసుకోవలసివుంటుందని ఆయన సూచించారు ఎక్కువగా ఆహారధాన్యాల ఉత్పత్తి తివ్వాతి పందజార చెరుకు ఉత్పత్తికి పరిశీలిచ్చే స్కీములు అయిన జరపాలని ఆయన అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో వున్న ప్రాజెక్టులనుగురించి నిర్వాళ్లు జరుగుతూ వున్న ప్రాజెక్టులనుగురించి కమీషన్‌వారు పలుసిన సమావారం సేకరించారు వ్వవ్వ వేసిన కార్యక్రమాలకు అయ్యేఖర్చునుగురించి కూడా కమీషన్‌వారు చర్చించారు. కమీషన్ యిక గుజరాత్‌లో పర్యటన ప్రారంభిస్తుంది రాష్ట్ర ప్రభుత్వం తోమ తమతమలతోను సంప్రతింపులు పూర్తి అయిన తర్వాత కమీషన్ నివేదిక తయారు చేస్తుంది

బొంబాయి మోటారుసమ్మె

రాజీకి ప్రయత్నాలు

బొంబాయి, జనవరి 3 సమాధానానికి వచ్చే ప్రయత్నమున మోటారు పనివారి సమ్మెకార్యావరణ సభ్యులు బొంబాయి ప్రభుత్వ రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ బాబూభాయ్ పటేలును కలుసుకొని మాట్లాడారు కాంగ్రెసు సేవాదళ శ్రీహరిలాల్ గాంధి ఈ సమావేశమును ఏర్పాటుచేశాడు మోటారు పనివారు కొన్ని సూచనలు చేశారని, ఈ సూచనలను ప్రభుత్వంవారు విచారిస్తారని, సోమవారంనాడు మరొక సమావేశం జరుగుతుందని పటేలుగారు తెలిపారు మోటార్లను రిక్విజిషన్ చేసే ఆర్డినెన్సు జారీ చేయడానికి ప్రభుత్వంవారు అధికారం పుచ్చుకున్నారు ఐనప్పటి ఇప్పుడు అవసరం కాకపోవడంవల్ల ఆ అధికారాన్ని బొంబాయి ప్రభుత్వం వుపయోగించుకోనదు బొంబాయి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పలుకోరగా ఆహారపదార్థాలు, ఇతర అత్యవసరమైన సప్లయిలు సంఘానికి ప్రాణధుల్యమైనవే ఉత్తరువును భారత ప్రభుత్వంవారు జారీచేశారు ఇది యిలావుండగా మారిన పరిస్థితుల దృష్ట్యా తమ భవిష్యత్ కార్యవిధానాన్ని నిర్ణయించుకోడానికి సమ్మె కార్యావరణ సంఘంవారు ఆదివారం నాడు సమావేశ మవుతున్నారు. వివిధ జిల్లా సంఘాల ప్రతినిధులు గూడా ఈ సభలో పాల్గొంటారు ఇంతవరకు సమ్మె శాంతియుతంగా జరిగింది సంఘటనలు జరిగినట్లు తెలియలేదు నేడు సమ్మె మూడోరోజు, 7 వేల మోటార్లు సమ్మెలో పాల్గొంటున్నవని కార్యావరణ సంఘంవారు తెలిపారు

లారీల రిక్విజిషన్

సమ్మెఫలితంగా రాష్ట్రప్రభుత్వ ఆలోచన

న్యూఢిల్లీ, జనవరి 3 బొంబాయి రాష్ట్రంలో మోటారుబండ్ల పన్నుకు అనుమతిగా మోటార్లను పడిపోవారు సమ్మె చేయడంవల్ల యేర్పడిన పరిస్థితిని యెదుర్కొనడానికి లారీలను రిక్విజిషన్ చేయ ప్రభుత్వం సంకల్పిస్తున్నది ఇట్టి అనుమతికోసం బొంబాయి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించిందని, భారత ప్రభుత్వం ఈ విషయాన్ని విచారిస్తున్నదని, వంటనే ఒక ఆదేశాన్నిస్తుందని జారీ చేయవచ్చునని తెలుస్తున్నది

7 గురి అరెస్టు

నేడు, సమ్మె రెండోదినంనాడు 7 గురు మోటారు డ్రైవర్లను అరెస్టు చేశారు అల్లరి చిల్లరిగా ప్రవర్తించినందుకు, నడుస్తున్న మోటార్లను అడ్డగించినందుకున్నూ వీరిని అరెస్టు చేశారు ఆరుగురిని జామీనుపై విడుదల చేశారు అల్లరులు జరుగకుండా చేయడానికి పోలీసులు ముఖ్య స్థలాల వద్ద కాపలా కాస్తున్నారు ఆహారపదార్థాల వంటి ముఖ్య వస్తువుల రవాణాకు అంతరాయం కలగలేదు ఏటిని రవాణా చేయడానికి ప్రభుత్వంవారు యితర యేర్పాట్లు చేశారు ప్రయాణీకులకు, మోటారు డ్రైవర్లకు యెట్టి గాయాలు తగలలేదు మొత్తం 1400 వందలమంది మోటారు పనివారు సమ్మె చేస్తున్నారు. అవసరం శలగక పోవడంవల్ల యింతవరకు ప్రభుత్వం తీసుకున్న మోటార్ల పన్నుపైని ఈ ఉపయోగించలేదు ఈ సమ్మెశాంతియుతంగా జరిగిందని సమ్మె కార్యావరణ సంఘం ప్రతినిధి తెలిపారు

జమ్మూ సమస్యపై రౌండు టేబుల్ సభ

డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ సూచన

న్యూఢిల్లీ, జనవరి 3: కాశ్మీరు ప్రభుత్వ ప్రతినిధులు, జమ్మూ ప్రజాపరిషత్తు ప్రతినిధులు ఒకచోట చేరి ప్రస్తుత తగాదాను అనుకూలంగా పరిష్కరించుకోవాలని భారతీయ జనసంఘం అధ్యక్షుడు డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీగారు నిన్న యిక్కడ సూచించారు

జమ్మూ ప్రజాపరిషత్తు ఆందోళనకారులకు జనసంఘం ద్రవ్యసహాయం చేయనప్పటికి ఈ ఆందోళన రేపుడలతమకు పాలుభూతి కలదని చెప్పారు డా॥ ముఖర్జీ ఇలా అన్నారు: నిర్బంధింపబడిన ప్రజాపరిషత్తు ప్రచారకులను విడుదలచేసి తరువాత రౌండు టేబిలుసభ జరపాలి బహిరంగ విచారణ ఫలితంగా ఒక నిర్ణయానికి వచ్చామని నూచించారు పొగులు పొగులు తివ్వటం, పశువులు పెట్టిందటం వంటి కొన్ని యితరచర్యలు కూడా తీసుకోవలసివుంటుందని ఆయన సూచించారు ఎక్కువగా ఆహారధాన్యాల ఉత్పత్తి తివ్వాతి పందజార చెరుకు ఉత్పత్తికి పరిశీలిచ్చే స్కీములు అవసరమని ఆయన అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో వున్న ప్రాజెక్టులనుగురించి నిర్వాళ్లు జరుగుతూ వున్న ప్రాజెక్టులనుగురించి కమీషన్‌వారు పలుసిన సమాచారం సేకరించారు వ్వవ్వ వేసిన కార్యక్రమాలకు అయ్యేఖర్చునుగురించి కూడా కమీషన్‌వారు చర్చించారు. కమీషన్ యిక గుజరాత్‌లో పర్యటన ప్రారంభిస్తుంది రాష్ట్ర ప్రభుత్వంతోమ తమతమలతోను సంప్రతింపులు పూర్తి అయిన తర్వాత కమీషన్ నివేదిక తయారు చేస్తుంది

పంచవర్ష ప్రణాళిక

అగర్వాల్‌గారి అభిభాషణ

మీరట్, జనవరి 3 కాంగ్రెసు కార్యదర్శి ప్రొఫెసర్ ఎస్ ఎన్ అగర్వాల్ గారు ఈవేళ ఇక్కడ మీరట్ కాలేజీలో పంచవర్ష ప్రణాళికను గూర్చి ప్రసంగిస్తూ, "ఏవిధంగా చూసినా గూడా భారతప్రభుత్వం తయారుచేసిన ప్రణాళికకు పాటలఅయినప్రణాళిక ప్రపంచంలో మరిఒకటి లేదని" అన్నారు

రష్యా తన ప్రథమ పంచవర్ష ప్రణాళికను విపవాసంతరం 11 సిళ్ళకు గాని తయారుచేయలేక పోయిందనీ ప్లానింగు కమీషన్‌వారు ఈ ప్రణాళికను తయారుచేయడంలో అవసరమైన జాప్యంచేశారనే విమర్శ ఎంతమాత్రం సహేతుకమైంది కాదనీ స్పష్టం చేసారు

"అదీకాక యీ అయిదేళ్ళలోను భారతప్రభుత్వం సాధించిన అభివృద్ధి అల్పమైందిఏమీ కాదు బహుశా ఇంతటి స్వల్పకాలంలో ఇంతఅభివృద్ధిని సాధించినదేశం ఎక్కడా లేదనికూడా చెప్పవచ్చు" ఈ ప్రణాళికను నిర్వహించడానికి యువకులు సర్వశక్తులా తోడ్పడాలని అగర్వాల్ గారు విజ్ఞప్తి చేశారు

ప్రభుత్వోద్యోగుల కర్తవ్యం

నాగపూర్, జనవరి 3: ప్రభుత్వోద్యోగులు దేశపునర్నిర్మాణ కార్యక్రమాలకు అనుగుణంగా తమ దృక్పథాన్ని మార్చుకొని పందవర్ష ప్రణాళిక విజయవంతి మయేటందుకు ఓపాను శక్తి కృషిచేయాలని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి రవిశంకర్ శుక్లా నేడు ఉద్బోధించారు

[కాశ్మీరు ముఖ్యమంత్రి హెచ్చరిక విడిగా ప్రకటింపబడింది]

మధ్యప్రాచ్యంలో భవిష్యద్విధానం

అమెరికా బ్రిటన్లకు ఏకీభావం

లండన్, జనవరి 3 మధ్య ప్రాచ్యంలో అనుసరించ వలసిన భవిష్యద్విధానం సందర్భంలో అమెరికా బ్రిటన్లకు ఏకీభావం కుదిరిందని అధికార వర్గాల ద్వారా తెలిసింది ఇది ఉన్నతాధికార స్థాయిన ఇక్కడి జరుగుతుండిన సంప్రదింపుల ఫలితమని కూడా తెలిసింది

చర్చిల్-ఐసెన్‌హోవర్ సమావేశం

వాషింగ్టన్ జనవరి 3: బ్రిటిష్ ప్రధాని చర్చిల్ ను తాము కలుసుకొనబోతున్నది సంబంధ పూర్వకంగానే ననీ, ఉభయదేశాల సంబంధబాంధవ్యాలకు చెందిన సమస్యల ప్రసక్తి ఆ సమావేశంలో రాదనీ ఐసెన్‌హోవర్ అన్నట్లు రిపబ్లికన్ పార్టీ సెనేటర్లు ఇద్దరు నేడూ ప్రకటించారు

ఈ సమావేశం ఉభయులకూ చిరకాల మిత్రుడైన ఒక పెద్దమనిషి ఇంట జరుగుతుందనికూడా ఐసెన్‌హోవర్ అన్నారట. ఈ సమావేశంలో ఎట్టి ఒప్పందాలు చేసుకోబోవటంలేదని ఐసెన్‌హోవర్ తనకు హామీ ఇచ్చినట్లు ఇంగ్లాండు సెనేటర్ ప్రకటించాడు మిల్టన్ యంగ్, రెపరెట్ హాల్ స్టన్ హాల్, సెల్ఫ్‌బ్రిడ్జెస్ అనే ఈ ముగురు సెనేటర్లూ ఇద్దరిలా ఐసెన్‌హోవర్‌ను కలుసుకొన్నారు

చర్చిల్ మంగళవారం, బుధవారం న్యూయార్కులో ఐసెన్‌హోవర్‌ను కలుసుకొంటారు గురువారం వాషింగ్టన్ వెళ్లి ట్రూమన్‌ను కలుసుకొంటారు

అమెరికాలోని ఫ్రెంచి రాయబారి హెన్రీబోనెట్ శుక్రవారం నాడు ఐసెన్‌హోవర్‌ను కలుసుకొన్నారు అంతకుముందు సెనెట్ కార్యదర్శి కాబున్ డి లెస్లీను చూశారు.

స్పెయిన్ స్థావరాలు అమెరికా వినియోగం

వాషింగన్, జనవరి 3 స్పెయిన్ నాకా, విమానస్థావరాలను అమెరికా బలగాలు వినియోగించుకొనే విషయమై ఉభయ ప్రభుత్వాలకు జరుగుతున్న సంప్రతింపులు పూర్తికావచ్చాయని అధికారవర్గాలు నేడు సూచించాయి

మార్షల్ టిటోకు బెదిరింపులు

లండన్, జన 4 యుగోస్లావియా మార్షల్ టిటో ఇక్కడికి వచ్చినప్పుడు ఆయనను హత్యచేస్తామని బెదిరిస్తూ ఆకాశమార్గాన ఉత్తరాలు అక్కడ ఇక్కడి యుగోస్లావియా రాయబారి కార్యాలయానికి వస్తున్నట్లు స్థానిక పత్రిక ఒకటి ప్రచురించింది ఇటువంటి ఉత్తరాలు కొన్ని బ్రిటిష్ పోలీసు ప్రధాన కార్యాలయానికి కూడా వచ్చాయట

పంజాబు మున్సిపల్ ఉపాధ్యాయుల సమ్మె

జీతభత్యాలు హెచ్చించాలని ఆందోళన

అంబాలా, జనవరి 3 జీతభత్యాలను హెచ్చించాలని కోరుతూ పంజాబు మునిసిపల్, జిల్లాబోర్డు పాఠశాలల ఉపాధ్యాయులు నేడు సమ్మె చేశారు పంజాబు జిల్లాబోర్డు ఉపాధ్యాయసమితి విజ్ఞప్తి ననుసరించి ఈ సమ్మె జరిగింది దీనిలో 14 వేలమంది ఉపాధ్యాయులు సభ్యులుగా వున్నారు ఉపాధ్యాయ సమితికిన్ని ప్రభుత్వవారికిన్ని ముఖ్య జరిగిన రాయభారాలు విఫలమైనవి సమ్మె నిరవధికంగా వుంటుందని సమితివారు తెలిపారు ఆదివారంనాడు ఉపాధ్యాయ సమితి ప్రతినిధులకున్నూ విద్యాశాఖామంత్రికిన్ని మధ్య జరిగిన సమావేశము ఫలకారి అవుతుందనే ఆశ పంజాబు విద్యాశాఖాధికారి శ్రీ కపూర్ వెలిబుచ్చారు.

షోలాపూరు మిల్లుతగాదా విచారణకర్తల రాక

షోలాపూరు, జన 3 షోలాపూరు మిల్లు పనివారి జీతాలకు సంబంధించిన తగాదాను పారిశ్రామిక కోర్టుకు నివేదించారు తగాదాను విచారించడానికి కోర్టువారు నియమించిన పురుషోత్తం కంజీ, శ్రీ గిల్లెస్పీగారలు నేడు ఇక్కడికి వచ్చారు కొన్నిపనులు చేసే కార్మికుల జీతాల ప్రమాణాలను నిర్ణయించాలని కార్మికులు కోరుతున్నారు ఇలా చేయకపోతేమంద్ర ప్రవీణులైన పని వారికి రాదగినంత జీతం ముట్టడంలేదని వారు అంటున్నారు ఈ తగాదాను పరిష్కరించవలసిన విచారిస్తారు

వలపర్ల హైస్కూలుకు భూరి విరాళం

వలపర్ల, జనవరి 1 వలపర్ల గ్రామ సంఘంవారు ఇక్కడి హైస్కూలు భవనాలనిర్మాణానికి 2000 రూపాయలు నిరాళంగా ఇవ్వడానికి, భవనంలో ఒకగది నిర్మించగలమనీ వాగ్దానం చేశారు.

నగర పోలీసుభటులు జాతీయ సేవా తత్పరులై ప్రవర్తించాలి

ఇన్‌స్పెక్టర్ జనరల్ కమిషనర్ల ఉద్బోధ

మదరాసు, జనవరి 3 పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు శ్రీ టి జి విసంజీవి, కమిషనరు శ్రీ జె దేవసహాయం గార్లు నగర పోలీసుభటులనుద్దేశించి ఈ క్రిందివిధంగా వివరించారు:

మదరాసు నేటి రక్షకభట సంఘమునకు పైందిన ముఖ్యమైన కార్యనిర్వాహకులు ఇరువురు ఈ నగరంలో పోలీసు శాఖవారి భక్తి, సక్రమసేవకు తమకు ముప్పుకలిగేటట్లుగా ప్రవర్తించారు. ఆ కారణమువలన వారిపై కఠినమైనచర్యలు తీసుకొనవలసి వచ్చినది ఈ విషయము తెలిసి ముఖ్యమంత్రిగారు ఎంతో చింతించారు మీరు ఈ రాజ్యమునకు ముఖ్యమైన అంగములలో ఒకరై ఉంటున్నారు ఆ కారణమువల్ల ఈ రాజ్యశ్రేయస్సు నిమిత్తము మీరు ఇటువంటి కార్యములు మనినీ చేయుదురనికోరుచు, తమ తరపున హృదయపూర్వకమైన ఈ విజ్ఞప్తి చేయవలసిందని ముఖ్యులు కోరారు

గుణగణములలోను ప్రజలలో ఉద్రేకములవల్ల కొందరు తప్పుమార్గము పట్టి సప్పుడు శాంతి భద్రతలను కాపాడేవారిని అదుపులో నుంచుటలోను, పోలీసుదళము మెరుగుమీద అభివృద్ధి పొందినదని రాజాజీ అను పేరుతో మీ అందరికి పరిచితులైన ముఖ్య మంత్రిగారు మిక్కిలి పంతోషించుచున్నారను విషయము మీరు మరవకూడదు ప్యాతింత్యము వచ్చిన తరువాత పోలీసువారి గుణగణముల అభివృద్ధిని మెచ్చుకొనుచు వారు పలుమారు బహిరంగముగా చాటియున్నారు ఆ వాలో చితముగా కొందరు చేయుతుంటారి కార్యములకు మీలో కొందరు లోబడిపోయినారను విషయము తెలిసి వారు ఎంతో బాధపడ్డారు అవాలో చితముగా తుంటరి కార్యములకు దిగినవారు ఈరాజ్యములో, ఉత్కృష్టమైన పట్టియు, భాగ్యతోయంతి మైన పట్టియు, ప్రాస్థానమును పూర్తిగా క్రమింద లేదు

ఇతర సాకర్ల సంఘములవలెనే మీ సంఘముకూడ చక్కగా నూహాంద బలమును చేకూర్చుకొని ప్రజల యొక్కయు, ప్రభుత్వముయొక్కయు మెప్పును పొందవలయు నని ముఖ్యమంత్రి గారు ఆశించుచున్నారు. తమఅభివృద్ధి కాంతిమంగాను, శీఘ్రముగాను సాగుతుందని వారు తలచిరి అయితే ఈ సంఘము పంపిన విజ్ఞప్తులను పరిశీలించి ఉత్తరువులు చేయువరకు వేచియుండక సంఘ బాయకులు తొందరపడి వ్యవహరించినట్లున్ను, ట్రేడ్ యూనియన్ల చరిత్ర, పరిజ్ఞానము లేకుండెన్ను, ప్రభుత్వ ఉద్యోగానికి, ప్రైవేటు ఉద్యోగానికి గల ముఖ్యమైన భేదమును తెలిసికోకుండెన్ను ట్రేడ్ యూనియన్ పద్ధతులను అవలంబించి దూరదృష్టి లేకుండ తొందరపాటున ప్రవర్తించినట్లున్ను కనబడుచున్నది సంఘముయొక్క ప్రస్తుతపు నాయకులతో ఆలోచన లేకుండ పోవడమే కాదు, జాతీయసేవలో పర్వ్రి వర్తనను, భక్తిని కూలత్రోయుటకు ఆతురతో నుండే వ్యోర్థపరులైన ఇతరులు ఉంటున్నారు వారివలలలో పడకండి వారు చేసే మాయలకు మోసపోకండి దురదృష్టవశాత్తుగ ఈ వారములో జరిగిన ఈ సంఘటన వెంటనే ఆగిపోయి ఈ నగరములోని పోలీసు దళమువారు స్వామి భక్తితోను, దేశభక్తితోను ప్రవర్తించి తమ శక్తిని పెంపొందించుకోగలరని ఆశింపబడుచున్నది

మీ కార్య నిర్వాహకులలో ఇద్దరు శిక్షింపబడినారని మీరు పొరబడుచుండేటట్టున్నది నిజమేనుంటే పి సి నె 835 రు ఎతిరాజ్ పనికిరాకుండ మాటమాటికి గైరు హాజరగుచు పై వారి మాటలను నిర్లక్ష్యము చేసినందుకు విచారణలో నున్నారు అతనిపై ఆరోపింపబడిన విషయములు చక్కగా విచారించి అతను చెప్పుకొనునని అంతియు విని, ఈ విషయము పరిష్కరింప బడుతుంది సంఘమును ప్రభుత్వమువారు అంగీకరించియుండు విషయము మీ కందరికి తెలిసిన విషయమే కాబట్టి ఇతనిని శిక్షించ వలయునను అభిప్రాయము ఏ మాత్రములేదు హెచ్ సి నె 2326 రు రాధాకృష్ణన్, పి సి నె 835 రు మీద మోపియున్న చార్జీని '24 గంటల లోపల' ఉపసంహరించుకొనవలసినదనియు, లేనిచో విపరీత పరిస్థితులు ఏర్పడుననియు అధికారులకు తెలియజేసియున్నారు ఇట్టి ప్రవర్తన పోలీసు దళము వారికి తగినదిగాని, ప్రభుత్వమువారు మన్నించ తగినది గాని కాదు ఎవరినిగాని శిక్షించు విషయము మాత్రముఆలోచనలో లేదు

ఈ రాజ్యములో ప్రజల జీవన పరిస్థితులు అభివృద్ధిని, ముఖ్యముగా అభివృద్ధి కార్యములకు పోలీసు దళమువారి దేశభక్తి, శ్రద్ధ అవసరమని శ్లాఘించియుండిన పోలీసువారి జీవన పరిస్థితుల అభివృద్ధిని, చేకూర్చుటకు ముఖ్యమంత్రి తాము చేయవలసినదంతయు చేయుదురని మీకు తెలియును ఈ నగర పోలీసు దళమునకు చెందిన వారందరు తాము సక్రమముగా పంపుకొను విజ్ఞప్తులను ప్రభుత్వము చక్కగా ఆలోచించి, అన్ని విషయములను న్యాయముగా పరిష్కరిస్తానని నమ్మవలెను ప్రభుత్వ అంగీకారముపొందిన తమ సంఘము శక్తిని, పలుకుబడిని సంపాదించి, బలపడవలసినంటే, పోలీసు దళమువారు, తాము ప్రస్తుతము అవలంబించిన పద్ధతులను వదలుకొని భక్తిని, క్రమశిక్షణను పునరుద్ధరించుకోవలెను

ఈ నగరములోని అన్ని తరగతుల పోలీసువారు తమ స్థానములోక్క ప్రాముఖ్యతను, గౌరవమును గమనించి హృదయ పూర్వకముగా ఇచ్చిన ఈ సలహాను పాటింతురని ఆశించుచున్నాము.

బూరగాం భూముల శిస్తు నిర్ణయ విధానం

శ్రీకాకుళంజిల్లా కాంగ్రెసు కార్యదర్శి ప్రకటన

పెక్కలి, డిసెంబరు 30 శ్రీకాకుళంజిల్లా కాంగ్రెసు సంఘం కార్యదర్శి శ్రీ బి ఎస్ రెడ్డిగారిలా ప్రకటిస్తున్నారు:

"బూరగాం ఎస్టేటు జమీందారు పరంగా వుండేటప్పుడు గల్లాశిస్తు విధానం అమలులో వుండెను దరిమిలా బూరగాం ఎస్టేటు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తర్వాత 1950 వ ఫసలీ మంచీ నగదుశిస్తు విధానం అమలులోకి వచ్చినది రీంకు మూడు యకరములు విస్తీర్ణంగల చిన్న చిన్న బందలు మూడు వాలుకు మినహాయిస్తే ఎట్టి జలాశయం కాని సుమారు 150 యకరముల విస్తీరంగల కేవలం మెట్టలో పల్లం భూములను జమీందారు తమ ల్యాండు రిజిస్టరులో జలాశయంగల పల్లం భూముల తరగతికి చెందినవిగా పరిగణించి లెక్కలు త

చేనేత పరిశ్రమ అభివృద్ధికి కృషి

శ్రీ ప్రగడకోటయ్యగారి విజ్ఞప్తి

నిడుదవోలు, జనవరి 1: చెన్నరాష్ట్ర చేనేతకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్య యిందులో. ఎ గారికి విడుదలగా వ్రాసినారు.

"మిల్లువస్త్రములపై భారత ప్రభుత్వము విధించవున్న సుంకం నుండి చేనేతపరిశ్రమాభివృద్ధికి గాను ఈ రాష్ట్రానికి పంచవర్షానికి 1 కోటి 25 లక్షలరూపాయలు కేటాయించినదని, ఈ మొత్తాన్ని చేనేత పరిశ్రమాభివృద్ధికి విధిగా వినియోగించవలెనో మద్రాసుప్రభుత్వం వివిధ ప్రణాళికలను పరిశీలిస్తున్నదని తెలుస్తున్నది. జిల్లా చేనేతకాంగ్రెసు సంఘాలు, పరిశ్రమాభివృద్ధియందాసక్తిగల పెద్దలు తమ సూచనలను చెన్నరాష్ట్ర చేనేత కాంగ్రెస్ కార్యాలయము, నిడుదవోలుకు పంపగోరుతున్నాను."

చేనేతవస్త్రాలు

మరికొన్నిటిపై విక్రయపన్ను మినహాయించే సూచన

హైదరాబాదు, జనవరి 3: చేనేత పనికారసంఘాల పరతులలో కొన్నిటిని అమ్మకం పన్నుసుంచి మినహాయించే విషయం ప్రభుత్వంవారి ఆలోచనలో ఉన్నట్లు హైదరాబాదు గ్రామపునర్నిర్మాణ మంత్రి దేవీసింగు చౌహాన్ గారు మొన్న గురువారంనాడు జనగాము తాలూకా చేనేతదారుల ద్వితీయ వార్షిక సభలో ఉద్ఘాటించారు.

హైదరాబాదు ప్రభుత్వంవారు ఇదివరకే కొన్ని రకాల చేనేత పరకును అమ్మకంపన్ను నుంచి మినహాయించారు.

నంద్యాల పురపాలక సంఘానికి ఎన్నిక

ఎన్నికల కమీషనరు తీర్పుపై ప్రకటన

మద్రాసు, జనవరి 3: నంద్యాల పురపాలకసంఘ ఎన్నికలలో తన ఎన్నిక చెల్లనేరదని ఏలెక్షను కమీషనరు తీర్పుపై "రిటర్న్ ఆఫ్ పర్టియూరీ" జారీ చేయవలసిందిగా శ్రీ కొల్ల పరశిమ్మయ్య తరఫున వకీలు చేయబడిన పరిహారాన్ని న్యాయమూర్తి గోవిందమీనన్ గారి ముందు విచారణకు [illegible] ఓటర్ల పేర్లు వ్రాయబడినవని, అందువలన ఓటింగు రహస్యానికి భంగం కలిగిందని, జిల్లా మునిసిపాలిటీల చట్టపు 37 (ఎ) 1 నెంబరుచే ఉల్లంఘింపబడినదని, గెలుపొందిన అభ్యర్థి తరఫున ఓట్లు చేయవలసిందిగా ఓటర్లను కోరినందుకు ఎన్నిక చెల్లనేరదని అతని ప్రత్యర్థి ఆరోపించారు.

ఓటర్లను కోరినట్లు నిరూపించిన విషయం నిజంకాదని అంగీకరించినప్పటికీ, జిల్లా మునిసిపాలిటీల చట్టంలోని నిబంధనలు ఉల్లంఘించబడినవని అందువలన ఎన్నిక చెల్లనేరదని ఎలెక్షను కమీషనరు తీర్పు నిచ్చారు

ఎన్నికైన అభ్యర్థి ఓటర్లను కోరినందులేదని ఎలెక్షను కమీషనరు అంగీకరించారని, కాగా న్యాయాలయం రహస్యానికి భంగం కలిగినప్పటికీ, దాని వలన ఓటర్లు తమ అభ్యర్థిని ఎన్నుకొనే విషయంలో ఏమీ మార్పులకు గురి లేదని, గెలిచిన అభ్యర్థి మంచి మెజారిటీతో ఎన్నుకోబడ్డారని, పిటీషనరు తరఫున కోరింపబడింది.

రిటరు బాకులు చేసుకుంటూ, ప్రత్యర్థులకు నోటీసు జారీ చేయాలనీ, యీ విషయంలో కార్యక్రమాన్ని అమలుచేయాలని జడ్జిగారు ఉత్తర్వులు జారీచేశారు

(శ్రీ కె రామిరెడ్డి, వి వెంకటరమణ రెడ్డిగారలు పిటిషనరు తరఫున హాజరైనారు)

బీడీఫాక్టరీ మూసివేత

శ్రీశైలం క్షేత్రం, జనవరి 3: పనివారలకు నోటీసు ఇవ్వకుండా స్థానిక బీడీ ఫాక్టరీని సదరు ఫాక్టరీ యజమాని శ్రీ జె రంగయ్యశెట్టిగారు మూసివేసినందున పల్లె సదరు ఫాక్టరీలో పనిచేసే సుమారు 200 మంది పనివారలు ఈవేళ పట్టణంలో ఊరేగింపు జరిపారు. ఆ తరువాత వారందరు శ్రీ రంగయ్యశెట్టిగారి ఇంటిముందు సమావేశమయినారు శ్రీ రంగయ్యగారిని విమర్శిస్తూ పలువురు పనివారలు ప్రసంగించారు. ఈ విషయమై యింకా దర్యాప్తు జరగుతున్నది

నాటక ప్రదర్శన

బహుపాత్రాభినయ నిపుణుడు శ్రీ ఎల్లా రు నిజాం అయిన ప్రకాశం డాక్టరు చంద్రశేఖరంగారు చిత్తూరులోని కస్తూర్బా హైస్కూలులో జనవరి 3 సాయంకాలం నాటకరీతిన "అపశ్రుతి" పిలుపు అనే నాటికలను చక్కగా ప్రదర్శించారు ఈకార్యక్రమానికి పౌర మెంటూ డిప్యూటీ స్పీకరు శ్రీ ఎస్ అనంతశయనం అయ్యంగారు అధ్యక్షత వహించారు శ్రీ కె రామస్వామి అయ్యంగారు ఏర్పాటుచేసిన ఈ ప్రదర్శనాలలో కైరస్ శ్రీమతి రత్నబాయమ్మ ప్రభృతులు పాల్గొన్నారు.

'పంచవర్ష ప్రణాళికను ప్రజలు జయప్రదం చెయ్యాలి'

తిరువూరు సభలో హైద్రాబాద్ ముఖ్యమంత్రి

ఉద్బోధ: శ్రీనికేతనానికి ప్రారంభోత్సవం

విజయవాడ, జనవరి 4 హైదరాబాదు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు నిన్న తిరువూరువద్ద "శ్రీ నికేతనము" టేనేక్ ట్రయినింగ్ కేంద్రమునకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ యర్నేని దమయంతి గారి కృషిని శ్లాఘించారు

గాంధీపద్ధతులలో పట్టుదలతో పని చేస్తున్న దమయంతిగారి కృషిని శ్రీరామకృష్ణారావుగారు ప్రశంసించి సంస్థకు ప్రజల సహకారము సంపూర్ణముగలభించగలదని ఆశించారు ఇటువంటి సంస్థలు ఇంకా వృద్ధి కావాలని కోరారు

శ్రీ రామకృష్ణారావుగారు తిరువూరులో బహిరంగ సభలో మాట్లాడుతూ దేశ శ్రేయస్సు పొరుగ్యం ఆధారపడిన పంచవర్ష ప్రణాళిక జయప్రదం అవుటకు తోడ్పడాలని ప్రజానీకమునకు విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు దుగ్గిరాల బలరామకృష్ణయ్య శ్రీ ఎ. వి. సుబ్బరామయ్య ప్రభృతులు పాల్గొన్నారు.

శ్రీ రామకృష్ణారావుగారు శ్రీ ఎ. కామేశ్వరరావుగారితో కలిసి ఏలూరు మీదుగ వాల్తేరు వెళ్ళారు.

భారత శైవ విద్యాసంఘం

న్యూఢిల్లీ, జనవరి 3: భారతదేశంలో శైవవిద్యకు ఎక్కువ ప్రాధాన్యమివ్వాలని తలంపుతో ప్రభుత్వం దేశానికంతటికీ సంబంధించి ఒక సంఘమును ఏర్పాటు చేశారు శ్రీయుతులు హన్నా సేన్, జరీనాకరీంభాయ్, హంసా మెహతా, శివరావు, తులసీదాస్ గుప్త, కుమారి ఎ రుస్తోంజీ, శ్రీ మేవకభోజరాజ్ ఇందులో సభ్యులు ఈ సంఘం ప్రపంచ శైవ విద్యా సంఘానికి అనుబంధితి మవుతుంది.

బెస్తరపల్లి గంజికేంద్రం నిర్వహణ

శ్రీ కె శాంతప్పగారి హర్షం

బెస్తరపల్లి, డిసెం 31: ఈ నెల కళ్యాణదుర్గం తాలూకా రిజర్వు నియోజకవర్గంనుండి ఎన్నికయిన శ్రీ కె. శాంతప్ప యం యల్. ఏ గారు అకస్మాత్తుగా బెస్తరపల్లి గంజికేంద్రందర్శించి తనిఖీచేశారు గంజి తాము స్వయముగా త్రాగిచాలరుచిగా వున్నదనియు గంజికేంద్రము చాల పరిశుభ్రముగా వుంచుకొన్నదనీ, ఇట్టి కేంద్రమునకు వంటకే పాలుపొడి, చేపలపొడి సప్లయి చేయాలనియు సూచించినారు.

పదవ గంజికేంద్రమును, ఉపాధ్యాయులను శ్రీ బి భాస్కరంపాలు గారున్ను గంజికేంద్రము మెంబరును శ్రీ బి హనుమప్పగారున్ను చాలశ్రద్ధగా నిర్వహిస్తున్నారని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చినారు.

చీరాల విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణకు 8 615 లక్షల రూపాయల మంజూరు

చీరాల, జన 2 చీరాల పురపాలక సంఘం ఆధ్వర్యంలోని చీరాలు, ఈపట్టణప్రాంతంలోని పరిశ్రమలు మొదలయినవాటిని అభివృద్ధి చేయడానికి కావలసిన విద్యుచ్ఛక్తిని సప్లయి చేయడానికై మద్రాసుప్రభుత్వం 8 615 లక్షల రూపాయలు మంజూరు చేసింది

తిరుపతికి కేంద్ర ఉపమంత్రి శ్రీఅలగేశన్ రాక

తిరుపతి జనవరి 2. భారత ప్రభుత్వం రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఎ వి అలగేశన్ గారు డిసెంబరు 31 వ తేదీ రాత్రి తిరుమలైకు వచ్చి ఈవేళమధ్యాహ్నం ఇక్కడికి చేరుకున్నారు శ్రీవారి ఆలయ రైల్వేస్టేషను సందర్శించి ప్రయాణీకులకు అక్కడ కల్పించబడిన సౌకర్యాలను పరిశీలించారు తిరుపతి ఫారెస్ట్ తరఫున అయనకొక విజ్ఞాపనపత్రం సమర్పించ బడింది రైల్వే స్టేషను అభివృద్ధికి అందులో కొన్ని సూచనలు చేయబడినవి తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ అన్నారావుగారు కూడా రైల్వే స్టేషనును అభివృద్ధి చేయవలసిన అవసరంగురించి మంత్రిగారికి చెప్పారు ఇంకా మరికొందరు కూడా విడ్డూపన పత్రాలు సమర్పించారు

తరువాత కేంద్ర ఉపమంత్రి శ్రీ అలగేశంగారు పడమర తిరుపతి స్టేషనును సందర్శించి దీనిని బాగుచేయించే విషయం పరిశీలన జరిపారు మంత్రిగారి వెంటనున్న పౌరశాలజిల్లా ప్రిన్సిపాల్ కూపరింటెండెంటు శ్రీకరకయ్యగారు పడమర తిరుపతి స్టేషనును పునరుద్ధరించవలసిన అవసరాన్ని ఉపమంత్రిగారికి వివరించిరి త్వరగా తమతమ నివేదికను పంపిందవలసిందిగా చెప్పారు ఇక్కడనుంచి వెళ్లినానికి ముందు శ్రీ అలగేశన్ గారు పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ తనకు సమర్పించబడిన విజ్ఞాపన పత్రాలలో కొన్నిమంచి సలహాలున్నవనీ జిల్లా ట్రాఫిక్ సూపరింటెండెంటు నివేదికలాగా శీఘ్రమే అమలుపరచవలసిందిగా తాను కోరుతానని తెలియజేశారు

ఇదివరకే తిరుపతి స్టేషనును సందర్శించి దీనిని బాగుచేయించే విషయం పరిశీలన జరిపారు మంత్రిగారి వెంటనున్న పౌరశాలజిల్లా ప్రిన్సిపాల్ కూపరింటెండెంటు శ్రీకరకయ్యగారు పడమర తిరుపతి స్టేషనును పునరుద్ధరించవలసిన అవసరాన్ని ఉపమంత్రిగారికి వివరించిరి త్వరగా తమతమ నివేదికను పంపిందవలసిందిగా చెప్పారు ఇక్కడనుంచి వెళ్లినానికి ముందు శ్రీ అలగేశన్ గారు పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ తనకు సమర్పించబడిన విజ్ఞాపన పత్రాలలో కొన్నిమంచి సలహాలున్నవనీ జిల్లా ట్రాఫిక్ సూపరింటెండెంటు నివేదికలాగా శీఘ్రమే అమలుపరచవలసిందిగా తాను కోరుతానని తెలియజేశారు

గ్రామవైద్యుల పరీక్షలు

కార్యదర్శి ప్రకటన

మద్రాసు, జనవరి 3: ప్రభుత్వ పరీక్షలు కమీషనరు కార్యదర్శి ఇలా ప్రకటిస్తున్నారు: రాసున్న, గ్రామవైద్యుల పరీక్షలు 1953 సంవత్సరం ఏప్రిలు 15 వ తేదీన ఎలూరు బళ్ళారి, మద్రాసు, తంజావూరు కోయంబత్తూరు శిక్షణ కేంద్రములలో ప్రారంభింపబడును పరీక్షలు సరిగ్గా 1953 జనవరి 21, (జరిగినాతో జనవరి 28)

యిదివరలో ఒకసారి ఈ పరీక్షకు హాజరై, ఉత్తీర్ణులుకాని అభ్యర్థులు, మరల హాజరు కాగోరినచో, యిదివరలో తాము హాజరైన పరీక్షా కేంద్రములోని జిల్లా మెడికల్ ఆఫీసరుగారి నుండి దరఖాస్తుఫారము, తదితర వివరాలు తెప్పించుకోవలెను మద్రాసు కేంద్రమునితో మద్రాసు, జేయాసైద్యకళాశాల ప్రిన్సిపాలుగారినుండి, గజెటులో ప్రకటింప బడినతరువాత, తెప్పించుకోవలెను.

మిగతా వివరములు 7-1-53 తేదీ గల ఫోర్టు సెంటు జార్జి గజెటులో ప్రకటింపబడును.

వలపర్లలో గ్రామాభ్యుదయ సంఘం

వలపర్ల, జనవరి 1: గుంటూరుజిల్లా వలపర్ల గ్రామములో యీ వేళ 'గ్రామాభ్యుదయ సంఘం' పేరుతో ఒక గ్రామీణ సాంఘిక సమితి స్థాపింపబడినది శ్రీ పరుసూరి వెంకటరత్నం (ప్రెసిడెంటు), శ్రీ ప్రగడ లక్ష్మీకాంతం (సెక్రటరీ), శ్రీ పరుసూరి సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీమక్కపాటి సత్యనారాయణశర్మ, శ్రీ కంకరమంచి రామకృష్ణశాస్త్రిగార్లు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నికయినారు. ప్రస్తుతం యీ సంఘమువారు గ్రామములోని నిరక్షరాస్యులకు దిన పత్రికలయందలి రాజకీయ, సాంఘిక విషయముల దదివి వినిపించుటకు కొందరు సభ్యులను నియమించుటానికి తీర్మానించారు తదుపరి యీ సంఘమువారు గ్రామసాంఘిక, వైజ్ఞానికాభివృద్ధికి గ్రామకూడలి స్థలములందు పల్లబల్లలు నేర్పరచి వాటిద్వారా గ్రామప్రజలకు రాజకీయ, సాంఘిక, వైజ్ఞానిక విషయముల తెలియజేయుట గూర్చి యింకను కొన్ని ముఖ్య విషయములగూర్చి తీర్మానములు జరిపిరి.

(ఒ. వి)

రైతుకూలీ ప్రజారాజ్యమే కృషికార్టీ లక్ష్యం

గుంటూరు, డిసెంబరు 26: గుంటూరు తాలూకా కృషికార్ లోక్ పార్టీ యూజనరాజ్యాధ్యక్షులు శ్రీ బి శివయ్యగారి అధ్యక్షతన నేడు బహిరంగసభ జరిగినది శ్రీయుతులు వీరాచారి, విజయకుమార్ గార్లు అమెరికా, రష్యాల విధానాలను విమర్శిస్తూ, రైతుకూలీ ప్రజారాజ్యమే తమ పార్టీ లక్ష్యమని వుద్బోధించారు

ఆంధ్ర రైల్వే ప్రయాణీకుల మహాసభ

డిసెంబరు ఆఖరువారములో విజయవాడయందు జరుగవలసిన ఆంధ్రదేశ రైలుప్రయాణీకులమహాసభకొన్ని అనివార్యమైన కారణములచే వాయిదా పడినదనిన్నీ ఎప్పుడు జరుగునదిముందు తెలియజేయబడునని ఆంధ్రదేశ రైలు ప్రయాణీకుల సంఘసహాయ కార్యదర్శి త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్తగారు గుంటూరునుంచి ప్రకటిస్తున్నారు

అజ్ఞాతవ్యక్తి దుర్మరణం

తిరుపతి, జనవరి 1: తిప్పత్రాగి అపస్మారక దశలోవున్న ఒక అజ్ఞాత వ్యక్తిని స్థానిక గవర్నమెంటు ఆస్పత్రిలో చేర్చి చికిత్సచేస్తుండగా అతడు గతరాత్రి మరణించాడు తిరుపతి సబ్ ఇన్స్పెక్టరు శ్రీ టి. వి సుబ్రహ్మణ్యంగారీవుదయం శవాన్ని పంచాయతీ చేయగా తిరుమలై హోటలులో పని చేసే వాడు ఆ వ్యక్తి అని స్పష్టమయింది ఇదివరకతనిమీద త్రాగుడు కేసు ఒకటున్నట్లు తెలుస్తున్నది

జొన్నల ధరలు

ఇటీవల యిక్కడ జొన్నల ధరలు విపరీతంగా పెరిగిపోయినవి ఇదేవిధంగా మైలో, మిగతా ఆహారధాన్యాల ధరలుకూడా విపరీతంగా పెరిగిపోయినవి

చోరీసొమ్ము దొరికింది

తిరుపతి నివాసి అయిన శ్రీ వెల్లాజయరామాచారి అనే ప్రఖ్యాత చోరీ సొమ్ము సుమారు 400 రూపాయల విలువ చేసే వగలు దుస్తులను స్థానిక సబ్ ఇన్స్పెక్టరు శ్రీ టి వి సుబ్రహ్మణ్యంగారు స్వాధీనం చేసుకొన్నారు. తిరువాతి విచారించగా వారంరోజుల క్రిందట స్థానిక లేడీడాక్టరు శ్రీమతి లక్ష్మీ బాసుదేవన్ గారింట్లో అపహరింపబడిన సొమ్ములివేనని తెలియరాగా ఎదురు జయరాముడ్ని పోలీసువారు అరెస్టుచేసి అతనిమీద కేసుపెట్టారు.

తాటిబెల్లం ఉత్పత్తి దారుల మహాసభ

పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వానికి అభ్యర్థన

రాజమండ్రి, డిసెంబరు 29: ఈనెల 26 వ తేదీన పశ్చిమ గోదావరిజిల్లా-తణుకు తాలూకా-సోమరాజు ఇలిందల పర్రులో తాటిబెల్లం ఉత్పత్తిదారుల మహాసభ శ్రీ పుసులూరి కోదండరామయ్యగారి అధ్యక్షతన జయప్రదంగా జరిగినది తొమ్మండు అలమూరు కౌపురస్తులు శ్రీ యల్లాప్రగడ సత్యనారాయణ మూర్తిగారు జాతీయ పతాకావిష్కరణం చేశారు. తీసుకున్న తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడినవి (1) అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారు ఆంధ్రరాష్ట్ర నిర్మాణంకొరకు ఆత్మార్పణచేసి తమ తపస్శక్తి ద్వారా ఆశయసిద్ధి పొందినారు గాన వారిని ఆంధ్రులందరూ అనుసరించి పురుషుని గా ఆరాధింతురుగాక (2) ఆంధ్రరాష్ట్ర నిర్మాణమున కంగీకరిస్తూ భారతప్రధాని చేసిన ప్రకటనకు హర్షిస్తూ మద్రాసు నగరమునూ-దానికి ఉత్తర-పశ్చిమ సరిహద్దులలోని గ్రామములతో కలిపి చీఫ్ కమిషనరు రాష్ట్రముగాచేసి ఆ ప్రాంతంలో నివసిస్తున్నవున్ను అరవ ఆంధ్ర-కన్నడ-మళయాళీ-సుజరాతీ మున్నగు అన్ని భాషలవారికి న్యాయమైన హక్కు పొలభ్యములు పరిపాలనలో కలిగేటట్లు చేయాలనీ (ట్రస్టీనగరమున ఉదాహరణ) తీర్మానించారు. (3) శ్రీ శ్రీరాములు గారి నిరాహారదీక్ష కాలములో ఆంధ్ర ప్రజలు చూపిన ఒరిమి-శాంతతిలపనున్నూ వారి నిర్యాణానంతరం చూపిన కార్యదీక్షనూ, యీ సభ కాలు ఆంధ్ర ప్రజల కభిక్షణ కలిగించుచున్నారు తాటిబెల్లం ఉత్పత్తి ఆంధ్రదేశములో వంశపారంపర్యగా వచ్చే వృత్తి అనీ, ఆ వృత్తిమీద ఆధారపడి జీవించేవారు ఆంధ్రదేశంలో రెండు లక్షలమంది ఉన్నారనీ, నుద్యపాన నిషేధ చట్టపు అమలు కార్యక్రమములో యీ రెండు లక్షలమంది నిరుద్యోగులయారనీ, కనుక ఈ పరిశ్రమకు సంబంధించినంతవరకు ఆ చట్టమును కొన్ని సరతుల మీద సడలింపుచేసి ఈ రెండు లక్షల మందికి వృత్తి నిలిపే బాధ్యత ప్రభుత్వముమీద ఉన్నదనీ తీర్మానించారు కొంతసుంది చెల్లం ఉత్పత్తిదారులు నుద్యపానిషేధచట్ట నిబంధనలను ఉల్లంఘించారని వారిని శిక్షించుటకాక ఆ గ్రామములోనూ, చుటుపట్టుల గ్రామాలలోనూ, ఈ వృత్తివారందరికీ లైసన్సులు తీసివేయుట చాల అధర్మమనీ యిటువంటి ఉల్లంఘన జరిపినవారి మీద మాత్రమే చర్య తీసుకోవలసినదిగా అధికారులకు నిర్దుష్టమైన ఉత్తర్వులు జారీచేయాలని ప్రభుత్వము వారిని కోరుతూ, తాటిబెల్లము మార్కెటింగుకు తగిన సహాయము చేసి ఈ వృత్తిలోని రెండు లక్షలమంది ఆంధ్రప్రజల జీవనోపాధికి సహాయము చేయవలసినదిగా ప్రభుత్వమువారిని అర్థిస్తూ తీర్మానించారు తాటిబెల్లం ఉత్పత్తిదారులకు వారి సహకార సంస్థలద్వారా చౌకబియ్యం డిపోలను ఇప్పించమని ప్రభుత్వమువారిని కోరారు ఈ వృత్తిలోనివారికి కావలసిన పనిముట్లను వారి సహకారసంస్థల ద్వారా చౌకధరలకు సప్లయిచేయుటకు తగిన ఏర్పాటు ప్రభుత్వమువారిని కోరుతూ తీర్మానించారు. స్వ. వి.

అనకాపల్లి సభలు

ఆంధ్రరాష్ట్ర సమస్యపై భిన్నవైఖరులు

అనకాపల్లి, డిసెంబరు 30: మద్రాసు లేని ఆంధ్రరాష్ట్రానికి ఆంధ్రులు అంగీకరించరాదని ప్రానిక గాంధి మార్కెట్టులో శ్రీ లంక జగన్నాథంగారి అధ్యక్షతన జరిగిన సభలో ఇండియా పార్లమెంటు సభ్యులు డాక్టర్ బంక సుందరంగారన్నారు ఇదివలన జరిగిన కొట్లాటలలో తుదిగాత్రులయినవారి తరఫున వ్యాయస్థానంలో పనిచెయ్యడానికి సభలో ఒక ఉపసంఘాన్ని నియమించారు. శ్రీయుతులు వి. ఎస్ సాగర్, లంక జగన్నాథం కొచ్చర్లకోట సుబ్బారావు, సుల్లిభాట్టువరావు, డాక్టర్ హయగ్రీవరావు, సుంకర మారిశ్చంద్రరావు, పాత్రుడు, గ్రంధి చలపతిరావుగార్లను ఆ ఉపసంఘానికి సభ్యులుగా నియమించారు

ఈనెల 1 వ తేదీన శ్రీ పి అర్ వల్లభన్ గారి అధ్యక్షతన, జరిగిన సభలో ప్రసంగిస్తూ ఇటీవల ఆంధ్రరాష్ట్రోద్యమం సందర్భంలో జరిగిన కాల్పులను నిశితంగా విమర్శించారు మద్రాసు విషయం ప్రస్తావిస్తూ విర్వివాద ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్ర మేర్పడడానికి శ్రీరాములుగారు ఆత్మబలిదానంచేశారనీ, నిర్వివాద ప్రాంతాలలో రాష్ట్రం తీసుకొనడమే కర్తవ్యమనీ అన్నారు (స్వ వి)

శ్రీమతి రుక్మిణీదేవి

విజయవాడ, జనవరి 2 అంతర్జాతీయ దివ్యజ్ఞానసమాజ అధ్యక్షపదవికి పోటీచేస్తున్న శ్రీమతి రుక్మిణీదేవి అరండేల్ విజయవాడకు ఈనెల 10 వ తేదీన వస్తున్నది. అపమయంలో స్థానిక దివ్యజ్ఞానసమాజ సుందరం లోనూ, ఎస్ ఆర్ ఆర్. అండ్ సి వి ఆర్ కళాశాల ఆవరణలోనూ ఆమె ప్రసంగిస్తుందని శ్రీ దిగవల్ల వేదగిరిరావుగారు తెలియజేస్తున్నారు.

కడపతాలూకాకు శిస్తురెమిషన్

ప్రభుత్వానికి విజ్ఞప్తులు

కడప, డిసెంబరు 29 కడప తాలూకా రైతుసంఘం కార్యదర్శి శ్రీ జాగిరెడ్డిగారి లిలు ప్రకటిస్తున్నారు "కడపతాలూకా చింతకొమ్ము దిన్నె పిర్కాలో 19 గ్రామాలనుంచి ప్రభుత్వంవారు కన్నుల ఆ పనులు చేసుకొనడాన్ని నిరసిస్తు వెంటనే మెట్టపైర్లకు శిస్తు రెమిషన్ యివ్వవలెనని తోట పైర్లకు శిస్తువసూలు వాయిదా వేయవలెనని, కరువు పనులు నిరిలిగా ప్రభుత్వ పెట్టవలెనని రైతు అప్పులకు మారటోరియం ప్రకటించాలని ఈ క్రింది గ్రామాదులనుండి పంతకొలు చేసి, జిల్లా కలెక్టరుకు, మద్రాసు ప్రధానమంత్రికి పంపడమైనది. 1. జాగిరెడ్డిపల్లె, 2 లైయనపల్లె, 3 బుగ్గిలేటిపల్లె, 4 వడిగెలపల్లె, 5. దొలత్ పురం, 6 చింతకొమ్ముదిన్నె, 7 రమణాపల్లె, 8 కాలపల్లె, 9. పాపాపాలి పేట, 10. పరపన్నపల్లె, 11 బుక్కిరెడ్డిపల్లె, 12. అరడ్డుగానిపల్లె, 13 అప్పరాజుపేట, 14 లక్కిరెడ్డిపల్లె, 15 గోపాలపురం, 16 బోబిలంపల్లె, 17 కర్నూలుపల్లె, 18 జమాలిపల్లె, 19 బుగ్గలపల్లె ఈ గ్రామాలలో పంతకొలు చేసి పంపినారు"

అరెస్టయినవారి విడుదల

అనకాపల్లి, డిసెంబరు 29. మొన్న 27 వ తేదీ శనివారం ఇటీవల ఆంధ్రరాష్ట్రోద్యమ సందర్భంలో జరిగిన విధ్వంసక కార్యకలాపాల్లో పాల్గొన్నవారిగా భావించి అరెస్టు చెయ్యబడ్డవారిలో 18 మందిని బెయిలుపై విడిచిపెట్టడం జరిగింది. మిగిలినవారిని ఈ వేళ విడిచిపెడ్తారని తెలుస్తోంది ప్రస్తుతం జాతీయవరగుంతా ప్రశాంతంగానే వుంది

తగరం పూడిలో అగ్నిప్రమాదం

సుమారు 4000 రూ॥ ల నష్టం

తగరంపూడి, జనవరి 1: అనకాపల్లి తాలూకా తగరంపూడి గ్రామంలో డిసెంబరు 31 వ తేదీన జరిగిన అగ్నిప్రమాదం ఫలితంగా సుమారు 400 ఇండ్లు, కోళ్లు, పందులు, సుమారు 1500 రూపాయల విలువగల గోనుసార పరశురాము గ్రీకి అయినవి మొత్తం 2000 రూపాయలవరకు నష్టపోయినట్లు అంచనా వేయబడిందని శ్రీ ఆళాపిళ్ళలచ్చారావుగారు కింఖువరం నుంచి వ్రాస్తున్నారు.

రొంపేరు భూములు

ముఖ్యమంత్రికి శ్రీ ప్రగడకోటయ్యగారి లేఖ

నిడుదవోలు, జనవరి 1: రొంపేరు భూములకు పట్టాలిచ్చే విషయంలో అనుసరించదగు కొన్ని సూచనలు చేస్తూ మద్రాసు శాసనసభ్యులు శ్రీ ప్రగడకోటయ్యగారు మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీమాన్ రాజగోపాలాచారిగారి కొక లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది. ఈ భూముల పంపకంవిషయంలో అందరికీ ఒకేసక్రమముయినవిధానం అవలంబించవలసిందిగా ఆ లేఖలో కోటయ్యగారు ప్రభుత్వాన్ని అభ్యర్థించినట్లు కూడా తెలుస్తున్నది.

భీమవరంలో త్యాగరాజోత్సవాలు

ఆస్థానకవికి సమ్మానం

భీమవరం, జనవరి 2 స్థానిక త్యాగరాయ భక్తసమాజం 34 వ వార్షికోత్సవం సందర్భంలో కవిసార్వభౌమ ఆస్థానకవి శ్రీ శ్రీపాదకృష్ణమూర్తి, శ్రీ హరిసాగరభూషణం గారలను త్యాగరాజాస్వామి పటంతోసహా 34 జతల చేతి లాగబడిన ప్రత్యేకాలంకృతమైన రథంలో ఊరేగించారు ఈవేళయాయం కాలం నుంచి ఈ త్యాగరాజోత్సవాల సందర్భంలో కార్యక్రమాలు సమధికోత్సాహంతో జరుగనున్నవి స్వ వి

తొయిలపట్టికి మంత్రి శంకరరెడ్డిగారి రాక

కోయిలపట్టి, జనవరి 2 కోయిలపట్టి తాలూకాలో ఇటీవల పరిస్థితులను స్వయంగా తెలుసుకుని చేటందుకుగాను మద్రాసు స్థానిక పరిపాలనా శాఖ మంత్రి శ్రీ శంకర రెడ్డిగారు ఈవేళ యిక్కడికి వచ్చారు స్థానిక పంచాయతీ బోర్డువారు మంత్రి గారికి స్వాగత పత్రం సమర్పించారు స్వాగత పత్రానికి మంత్రిగారు సమాధానం చెపుతూ, పీటేట కరువు నివారణకు ప్రభుత్వం అయిదారుకోట్ల రూపాయలు వెచ్చిస్తున్నదనీ, ఈ యేటి వీరకరువువల్లా ప్రభుత్వం ఇంకా యెక్కువ ఖర్చు చేయవలసి వచ్చిందనీ, సినిమాలకు లైసెన్సులిచ్చే అధికారం మొదట్లో పంచాయతీ బోర్డులకివ్వగా కొన్ని పంచాయతీ బోర్డులు తమ అధికారాన్ని దుర్వినియోగం చేయటం వల్ల జాలికా అధికారం తీసివేయవలసి వచ్చిందనీ, మెహూ, రాజాతేల జాయకత్వాలలో ప్రజలు విశ్వాసముంచాలనీ అన్నారు ప్రథమ శ్రేణి పంచాయతీలకు వచ్చేనెల మొదటివారంలో యెన్నికలు ప్రారంభం కానున్నవని కూడా మంత్రి శంకర రెడ్డిగారు ఈ సందర్భంలో పల్లడించారు

'స్టాలిన్' ఐసెన్ హోవర్ సమావేశం కావాలి

డాన్ పత్రిక సూచన

కరాచీ, జనవరి 4: జనరల్ ఐసెన్ హోవరు, మార్షల్ స్టాలిన్‌లు కరాచీలో కలుసుకోవడం కూడనుందని డాన్ పత్రిక నేడు ఒక సూచన చేసింది

మార్షల్ స్టాలిన్ చేసిన ఈ సూచనను తేలిగ్గా కొట్టిపారవేయడం అనుచితమని అమెరికాలో అధికారాన్ని స్వీకరించిన అనంతరం జనరల్ ఐసెన్ హోవర్ ఈ విషయాన్ని గూర్చి ఆలోచించాలని డాన్ విజ్ఞప్తి చేసింది

ధేనువకొండ పంచాయతీబోర్డు ఎన్నికలు

ఒంగోలు, జనవరి 2: డిసెంబరు 31 వ తేదీన ఒంగోలు తాలూకా ధేనువకొండ గ్రామ పంచాయతీబోర్డు ఎన్నికలు జరిగినవి చిరుకూరి రామకోటయ్యగారు పోటీలేకుండా ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికైనారు. శ్రీయుతులు వలజల తాతయ్య జాగిరేని లక్ష్మయ్య, బొన్నలగడ్డ రామయ్య, జవాలీ షేక్ మదారుసాహెబు, గుంజి శేషంలాల, గోకతోటి వెంకటేశ్వర్లుగార్లును ఏకగ్రీవంగా సభ్యులుగా ఎన్నికయినారు

అర్తమూరు పంచాయతీబోర్డు ఎన్నికలు

అర్తమూరు, జనవరి 1: బందరు తాలూకా అర్తమూరు గ్రామపంచాయితీ ఎన్నికలు డిసెంబరు 26 వ తేదీన బందరు డిప్యూటి పంచాయితీ ఆఫీసరు, డిస్ట్రిక్టు పంచాయితీ ఆఫీసర్ల సమక్షంలో జరిగినవి ఈ పంచాయితీబోర్డులోని ఎనిమిదిసీటు సభ్యులలో ఒకరు పోటీలేకుండా ఎన్నిక అయినారు అధ్యక్షుడ్డవికి పోటీచేసిన ముగ్గురిలో ఒకరు విరమించుకొనగా కాంగ్రెసు పార్టీకి చెందిన శ్రీ మోచర్ల వెంకటసుబ్బారావుగారు పెద్ద మెజారీతో గెలుపొందినారు. పోటింగు ప్రశాంతముగా జరిగినది.

పత్తేపురం పంచాయతీ ఎన్నికలు

తాడేపల్లిగూడెం, డిసెంబరు 30 ఈ తాలూకా పత్తేపురం పంచాయతీ బోర్డు యెన్నికలు 26 వ తేదీన గణపవరం డిప్యూటీ పంచాయతీ ఆఫీసరు శ్రీ వెంకట్రామయ్యగారు జరిపారు అధ్యక్షులుగా శ్రీ పి కనకేశ్వర రామరాజుగారిని, సభ్యులుగా పత్సముట్ల చిట్టిరాజు, రొక్కాల శ్రీపయ్య, నీలపాల సత్యం, ఇందుమూరి జానకిరామరాజు, పక్కా శాతయ్య, శ్రీమతి పూసంపూడి పెద్దమ్మగార్లను యెన్నుకొనిరి జిల్లా పంచాయతీ ఆఫీసరు శ్రీ కె. వరసింహరా

క్రీడారంగం:

ఇండియాతో మొదటి టెస్ట్ ఆడే వెస్ట్ ఇండీస్ జట్టు

నలుగురు సరికొత్త ఆటగాళ్లకు అవకాశం

ట్రినిడాడ్, జనవరి 4 భారతీయ క్రికెట్ జట్టుతో జరిగే మొదటి టెస్టులో వెస్ట్ ఇండీస్ తిరిగిన 4 గురు కొత్త ఆటగాళ్లు పాల్గొంటారు ఈ టెస్ట్ జనవరి 20 వ పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో జరుగుతుంది ఈ నలుగురూ అంతర్జాతీయ క్రికెట్‌లో పాల్గొనడం ఇదే మొదటి సారి వీరిద్దరు ఆలీవర్ డెమ్మింగ్, ఫ్రాంక్ కింగ్ (వీరిద్దరూ ఫాస్ట్ బౌలర్లు), ఆల్ఫీ ఓన్స్ (వికెట్ కీపర్), బ్రూస్ పైరో, ఇంగ్లాండ్ ఇండియా, ఆస్ట్రేలియాలలో వెస్ట్ ఇండీస్ పర్యటనలో వాలాన్న రాబర్ట్ క్రిస్టియానీ ఈ జట్టులో లేకపోవడం ఒకవింత మొత్తం జట్టులోనివారి పేర్లు జెఫ్రీ స్టాల్ మేయర్ (కెప్టెన్) జెఫ్రీ గోమెజ్, సోనీరమాధిన్, అలికర్ డెమ్మింగ్, ఫ్రాంక్ వోరెల్, ఎవర్టన్ వీక్స్, క్లాడ్ వాల్కాట్, ఫ్రాంక్ కింగ్, అలన్ రే, ఆల్ఫ్రెడ్ వాలెంటైన్, ఆల్ఫీ ఓన్స్, బ్రూస్ పైరోడా

అంతర్విశ్వ విద్యాలయ క్రికెట్‌లో ఉస్మానియాపై మైసూరు గెలుపు

బెంగుళూరు, జనవరి 4 రోహింటన్ బేరూ ట్రాఫీకై జరిగే అంతర్విశ్వ విద్యాలయ క్రికెట్ పోటీలలో నేడు మైసూరు ఉస్మానియాపై గెలిచింది మైసూరు మొదటి ఇన్నింగ్స్‌లో 280 పరుగులు చేసింది రెండో ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 286 పరుగులు చేసి డిక్లేర్ చేసింది ఉస్మానియా మొదటి ఇన్నింగ్స్‌లో 222, రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది

రంజీట్రాఫీ ఈస్ట్‌జోన్ క్రికెట్. బీహార్ కెప్టెన్ సెంచరీ

కలకత్తా, జనవరి 4 రంజీట్రాఫీ ఈస్ట్‌జోన్ క్రికెట్ సెమిఫైనల్ ఆటలో నేడు, రెండోరోజున, ఆట ముగిసేసరికి బీహార్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేశారు

నేడు మొదట బెంగాల్ మొదటి ఇన్నింగ్స్ కొనసాగించి 82వ పరుగులు చేసి అంతా అవుటయారు

నేటి ఆటలో విశేషం బీహార్ కెప్టెన్ పతే బెనర్జీ సెంచరీకొట్టి, అవుటుకాకుండా నిలవడం రంజీ ట్రాఫీ టూర్నమెంటులో ఇతడు సెంచరీ కొట్టడం ఇది మూడవసారి

పాకిస్తాన్ క్రికెట్

డాక్కా, జనవరి 4 కర్దార్ జట్టు తూర్పు బెంగాల్ గవర్నర్ జట్టు తూర్పు ఎదిగిన క్రికెట్ మ్యాచ్ డ్రా అయింది కర్దార్ జట్టులోని ఇమ్తియాజ్ అహ్మద్ నేడు అఖరి రోజున, ఒకచక్కా ఒక సెంచరీ కొట్టాడు గవర్నరు జట్టు 114, 216 పరుగులు తీశారు కర్దార్ జట్టు 100, 161-3 తీశారు

కేరళ క్రికెట్

ఎర్నాకులం, జనవరి 4 కేరళ క్రికెట్ టూర్నమెంట్ ఫైనల్‌లో కొచ్చిన్ యునైటెడ్ క్లబ్ త్రివేంద్రం క్రికెట్ క్లబ్బును 5 వికెట్లతో ఓడించింది మొదటి జట్టు 121, 83-5 తీశారు రెండోజట్టు 48, 104 తీశారు

బొంబయి హాకీ

బొంబయి, జనవరి 4 బొంబయి రాష్ట్ర హాకీ అసోసియేషన్ పోటీలలో నేడు తాతా స్పోర్ట్స్ క్లబ్ 'ఎ', లూసిటేనియన్స్ 'ఎ' సు 3-1 గోలులతో ఓడించింది.

మదరాసు గుఱ్ఱపు పందెముల ఫలితాలు

మదరాసు, జనవరి 4 మదరాసు గుఱ్ఱపు పందెములలో నాల్గవ తరగతి బారతీకు గుఱ్ఱాలకు జరిగిన శివరంగకవ్ పందెమును హోలీ యస్ యం ఇస్మైల్ గారి 'హాట్ ట్రిక్' అనే గుఱ్ఱం గెలిచింది ఈ విజయం జాకీ శంకర్ సాధించాడు డ్రాగెన్ ఫ్లవర్ రెండవ స్థానం బడసింది

ప్రధాన జాకీ స్టీవన్సు రెండవ పందెములలో గెలుపు సాధించాడు

ఫలితాల వివరాలు యీ రీతిగా ఉండినవి

రామేశ్వరం ప్లేట్ 5 ఫ (1) నవ అజెబ్ 9-5 స్టీవన్సు (2) మిర్జాని 8 2 అహ్మద్ ఖాన్ (3) సింట్రా 9-2 ధాన్సన్ (4) పుష్పమాలా 8-2 పీకాక్

డివిడెండ్లు గెలుపునకు రు 16 ప్లేసులకు రూ 12 రూ 14

ఇండియన్ బ్రెడ్ ప్లేట్ 1 మై (1) గోలన్ మెమరీ 8-9 బుక్ ఫాయి (2) ఆజ్ యూరజ్ 8-1 యస్ కె బ్లాక్ (3) చంద్రమహల్ 9-1 అహ్మద్ ఖాన్ (4) గజయకుట్ 7-11 హెండర్సన్

డివిడెండ్లు గెలుపునకు రూ 66 ప్లేసులకు రూ 20, రూ 24

నెల్లూరు ప్లేట్ (1 మై) (1) ఫ్రైస్ సిల్వర్ 8 7 స్టీవన్సు (2) [illegible] (3) [illegible] 8-4 [illegible] (4) మైఖేలిటం 9-2 [illegible]

డివిడెండ్లు గెలుపునకు రూ 44 ప్లేసులకు రూ 18, రూ 70, రు 18

తిరువల్లేరి ప్లేట్ డివి 1, 1 మై (1) ప్రిన్సు మర్లో 8 5 ఎగాన్ (2) అజీజ్ పాషా 8-13 బుక్ గాఫిన్ (3) అప్ రైట్ 9-2 ఆగ్నూ (4) రీపే 8-5 స్టీవన్సు.

డివిడెండ్లు గెలుపునకు రూ 58, పేసులకు రూ 18, రు 14, రు 22

శివరంగాకప్ (6 ఫ) (1) హాట్ ట్రిక్ 8-5 శంకర్ (2) డ్రాగెన్ ఫ్లవర్ 7-12 బట్ ఫాయి (3) లోజెన్ ప్రిన్సు 8 2 స్టీవన్సు (4) ఆటాఅల్లా 9-1 ఖ్రుద్దిన్

డివిడెండ్లు గెలుపునకు రు 24 ప్లేసులకు యీ 14 రూ 46 రూ 24

రెనాలాప్లేట్ (6 ఫ) (1) లీమోనిడెస్ 8-6 జేబనీల్ (2) డెర్బ్రగ్ 9-2 టాడ్ (3) గ్రీన్ డ్రాగన్ 9-4 అహ్మద్ ఖాన్ (4) మాయన్జా 7-4 శంకర్

డివిడెండ్లు గెలుపునకు రూ 32 ప్లేసులకు రూ 16, రూ 86, రూ 16

హిల్టుబాండ్ మెమరియల్ ప్లేట్ (7 ఫ) (1) డెర్బ్రగ్ 7-11 సీవన్సు (2) నిక్ నాక్ 9 4 ఎఫ్ కె బెక్ (3) హిందోలబూం 8-12 అహ్మద్ ఖాన్ (4) చిరీగ్విన్ 8-7 హెండర్సన్

డివిడెండ్లు గెలుపునకు రూ 16 పేసులకు రూ 12 రూ 14 రూ 12

రాయల్ యూనైటెడ్ 807 టి కార్డు సెరీ రూ 20 ట్రిపుల్ ఈవెంటు 149 టికెట్లకు సెరీ రూ 287.

కొత్తపల్లి వితంతువు కేసు కొట్టివేత

మేజస్ట్రేటు తీర్పు

కర్నూలు, జనవరి 3 "ద్రోణాచలం తాలూకా కొత్తపల్లి గ్రామమునకు చెందిన ఒక వితంతువు గర్భస్రావము చేసుకొని కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పబడిన విషయం, ఆ ఆసుపత్రిలో అప్పుడు లేడీ డాక్టరుగా పనిచేయుచున్న డా॥ (కుమారి) గిరిజాబాయిగారు పోలీసువారికి తెలుపవలసినట్టి భాధ్యత నెరవేర్చలేదని ఆ మెపై ఉద్దేశ్యపూర్వకముగా తప్పు మోపుటకు కర్నూలు జిల్లా మెడికల్ ఆఫీసరు డా॥ జి తిమ్మారెడ్డిగారు ఈ కేసులో ప్రయత్నించారు కాని, కేసులోని సాక్ష్యము బట్టి చూచిన, ఆమెపై మోపుటకు ప్రయత్నించ నింద అన్యాయమైనదని కన్పడుచున్నదని" కర్నూలు సబ్ మేజిస్ట్రేటు శ్రీ జి గోపాలకృష్ణయ్యగారు మున్న ఒక కేసులో చెప్పినతీర్పులో నుడివిరి ముద్దాయి ఎప్పుడైన గర్భిణిగా ఉన్నట్లు సాక్ష్యముకూడ బొత్తిగా లేదనుచు, మేజిస్ట్రీగారు ఆమెను విడుదల చేశారు

డా॥ కుమారి గిరిజాబాయిగారు మాత్రము, ముద్దాయిలో ఎట్టి గర్భప్రావ చిహ్నములు కన్పించలేదని తమ సాక్ష్యములో అన్నారని మేజిస్ట్రేటుగారు చెప్పారు ముద్దాయి విషయంలో, గర్భస్రావ చేదముగా ఆమె పరిగణించలేదనీ అట్లు చేయవలెనని డా॥ తిమ్మారెడ్డిగారు కూడ తనకు చెప్పలేదనీ ఆమె అన్నారు మెడికల్ సర్టిఫికెట్ ఇమ్మని పోలీసువారు కూడ తనను అడుగలేదని ఆమె అన్నారు ఒక స్త్రీని గర్భస్రావపు అనుమానమునకుగాను పరీక్ష చేయవలయునన్న, ఆ మెయందు ప్రాతఃకూలకముగా ఇద్దరు సాక్షులఎరుట ఒప్పదల తీసుకొనవలసిందని సివిల్ మెడికల్ కోడ్‌లో వ్రాసి ఉన్నట్లు తనకు తెలియునని కూడా డా॥ గిరిజాబాయి గారన్నారు.

ఆ ఖరున మేజిస్ట్రేటుగారిలా అన్నారు: "డా॥ తిమ్మారెడ్డిగారి సాక్ష్యము మాటి మాటకి మారుచుండెను వర్గల రిపోర్టులు అతను ప్రతినము పంపలకముచ్చేస్తూ ఉండినప్పుడు, వాటిలో వ్రాసిన సంగతులు తనకు తెలియవని ఆయన చెప్పడం నమ్మడానికి వీలు లేదు అతను చెప్పడం మినహా, ముద్దాయి స్త్రీ, వితంతువు, కాదా, అనవిషయంలో సాక్ష్యమేలేదు మరియు ముద్దాయి ఎప్పుడైన గర్భిణిగా నుండినట్లు కూడ సాక్ష్యము బొత్తిగాలేదు ఆమె గర్భిణిగా నుండినట్లు తను పోలీసువారికి చెప్పనేలేదని డా॥ తిమ్మారెడ్డిగారు అన్నారు

అంగుచే ముద్దాయిపై పెట్టబడిన కేసు నిరాధారమైనదనదు, మేజిస్ట్రేటుగారు ఆమెను విడుదలచేశారు స్వ వి

ఢిల్లీకి డా॥ చెన్నారెడ్డి ప్రయాణం

సికిందరాబాదు, జనవరి 8. రేపు 8, 9 తేదీలల్లో ఢిల్లీయందు జరుగనున్న ఆహారమంత్రుల సభకు హాజరగుటకై హైదరాబాదు సప్లయిమంత్రి డాక్టరు యం చెన్నారెడ్డిగారు రేపు న్యూఢిల్లీకి వెళ్లనున్నారు

తక్కిన ఎన్నో విషయాలతో బాటు ఆ సభలో ఆహారధాన్యాల ఎగుమతి దిగుమతి విధానమున్ను, ప్రతి రాష్ట్రంయొక్క అవసరాలున్ను కూడ చర్చింపబడతాయని తెలుస్తున్నది

హైదరాబాదులో ఆహార పరిస్థితి

సంతృప్తికరంగా ఉన్నట్లు సప్లయిమంత్రి ప్రకటన

హైదరాబాదు, జనవరి 8 హైదరాబాదులో ఆహారపరిస్థితి పూర్తి సంతృప్తికరంగా ఉన్నదనీ, ప్రభుత్వం వారి గోదాములలో నిలవ ఉన్న జొన్నలు సుమారు మరొక అయిదు నెలలకు సరిపోగలవనీ హైదరాబాదు సప్లయిమంత్రి డాక్టరు యం చెన్నారెడ్డిగారు ఇవాళ పత్రికా ప్రతినిధులకు చెప్పారు రానున్న సంవత్సరానికి సంస్థాన అవసరాలేమిటో తెలుసుకొన్నతర్వాతగాని తక్కిన రాష్ట్రాలకు ఎంతమాత్రం జొన్నలు ఎగుమతి చేయగలరో చెప్పలేమనికూడ ఆయన చెప్పారు

"సంస్థానమందు కొన్ని కొన్ని ప్రాంతాలలో వరిపంట బాగా దెబ్బతిన్నది కాని ప్రభుత్వంవారు పరిస్థితిని ఎదుర్కొగలరు భారతప్రభుత్వంవారు ఈ పాలకు 20,000 టన్నుల బియ్యం మిచ్చారు వచ్చే సంవత్సరానికి బహుశా 40 వేల టన్నులు కేటాయించవచ్చు సంసారంలో ఎంతలేదన్నా 80 వేల టన్నులు సేకరించవచ్చునని అంచనా వేయబడింది ఈ 70 వేల టన్నులతో సంస్థాన అవసరాలను బాగా గట్టెక్కవచ్చు అయితే, రేపను ప్రాంతాలలో బియ్యం పరిమాణాన్ని పెంచే సావకాశం మాత్రం ఉండదు

కొన్ని కొన్ని క్షామప్రాంతాలలోని కాటకస్థితిని తొలగించడానికి ప్రభుత్వంవారు తగు చర్యలు తీసుకొన్నారు సరసగర దుకాణాలు, చౌకధర దుకాణాలు మరికొన్ని పెటించారు అక్కడైనా ప్రజలు కొనుగోలుశక్తి లేక బాధపడుతున్నారేగాని ధాన్యం దొరకకకాదు అటువంటిచోట్ల ప్రభుత్వంవారు 11½ లక్షల రూపాయల వ్యయానికి పాలుమారక కరువునివారణ పనులు ప్రారంభించారు

బొంబాయి, మద్రాసు రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతాలగుండా జొన్నల అక్రమంగా రవాణా అవుతున్నట్లు ప్రభుత్వానికి సంగతి తెలియవచ్చింది సుంకం, పోలీసుశాఖల సహాయంతో అటిది జరగకుండా తీవ్రమైన నిరోధక చర్యలు తీసుకోబడినవ"అని చెన్నారెడ్డిగారు చెప్పారు

నాందేడు జిల్లా గ్రామంలో హత్య

సికిందరాబాదు, జనవరి 2 నాందేడు జిల్లా దేగ్లూరు తాలూకా బీర్కాండ్ గ్రామంలో నిన్నటదినం ఒకమనిషి హత్య చేయబడి ఇంకొక తీవ్రగాయాలు కలిగింపబడిన ఘటితంగా ప్రజల్లో ఇరుపక్షాల వారి మధ్య ఉద్రిక్త పరిస్థితి ప్రబలినట్లు ఇవాళ ఇక్కడికి చేరిన అధికార వార్తలు తెల్పుతున్నది

చాకలికులానికి చెందిన ఒక అమ్మాయిని ఎవడో ఒక ముస్లిము చెరపబోయినట్లూ, ఆకులం వారంతా ఆ అమాయిత్యం చూచి సహించలేకఅడ్డుపడినట్లూ, అంగు మీదట ఆ ముస్లిము ఆ కోపం పట్టలేక ఒక కత్తి తీసికొని ఒకవ్యక్తిని పొడిచి చంపి ఇంకొకని ప్రబలగాయాల పాలుచేసినట్లూ ఆ వార్త తెలుపుతున్నది

ఈ సంఘటనతో పోళ్ళో చాలా ఉద్రిక్తత రేగింది కాని, తక్షణమే అక్కడికి ఒక పోలీసుబట్టాలు వెళ్ళింది పరిస్థితి యిప్పుడు అగుపడుతోంది అట్లు తెలిసింది



డిసెంబర్ 28 వ తేదీన, కాకినాడ పౌరులు, అమరజీవి పొట్టి శ్రీరాములుగారి చితాభస్మాన్ని, తుల్యసాగరలో నిమజ్జనంచేసే నిమిత్తం, ఊరేగింపుతో తీసుకుపోతున్న దృశ్యం

శ్రీ పొట్టి శ్రీరాములుగారి నిర్యాణ సందర్భంలో సాలూరులో బీదలకు అన్నదానం

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు మొన్న శుక్రవారం సాయంత్రం త్యాగరాయ నగరంలోని సోషల్ అండ్ కల్చరల్ క్లబ్బులో ఆంధ్ర రాష్ట్ర విభజనను గురించి మాట్లాడారు డి యస్. శాస్త్రిగారు అధ్యక్షత వహించారు

వ్యవసాయాభివృద్ధి ప్రాధాన్యం

హైదరాబాదు ముఖ్యమంత్రి ప్రసంగం

హైదరాబాదు, జనవరి 2 ఇప్పుడిప్పుడు దేశంలోనూ అభివృద్ధివైపు పురోగమిస్తున్నదనీ, ఆ పురోగమనం నెమ్మదిగా జరుగుతున్నా నిలకడగలదైనదనీ హైదరాబాదు ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు 13 వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనాన్ని నేడిక్కడ ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు మనవిజయాలనూ, సుసాధించిన సాధనలనూ అతిగా అంచనా కట్టరాదుగాని అట్టివి హీనంగా అంచనాకట్టినా ఉపయోగం ఉండదని చెప్పారు దేశంలోని పరిశ్రమలలో కెల్ల వ్యవసాయమే పెద్దపరిశ్రమలనీ అయిదేండ్లకూ భర్చుపెట్టడానికి అంచనా వేసుకొన్న 2069 కోట్ల రూపాలలో సగానికిపైగా వ్యవసాయానికే ముఖ్యంగా మీరుకటారనీకూడ ఆయన అన్నారు దేశంలో కుటీరపరిశ్రమలనూ, చిన్నపాటి పరిశ్రమలనూ ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని చెప్పారు స్వ వి

డాక్టరు రాధాకృష్ణకు హైదరాబాదు పౌరసన్మానం

హైదరాబాదు, జనవరి 8 ఉస్మానియా విశ్వవిద్యాలయపరిమత్తు స్నాతకోత్సవంలో స్నాతకోపన్యాసమిచ్చుటకై ఈనెల 12 వ తేదీవారు ఇక్కడికి వచ్చినప్పుడు భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ యస్ రాధాకృష్ణగారికి పౌర సన్మానం సమర్పించుటకు హైదరాబాదు మునిసిపల్ కౌన్సిలువారు నిశ్చయించారు.

దేశముఖులకు ఇచ్చే నగదు గ్రాంట్లు

రద్దువిషయమై పరిశీలక ప్రత్యేక సంఘం

హైదరాబాదు, జనవరి 8 వారు వారు చేసిన సేవలకై వివిధ వ్యక్తులకు ప్రభుత్వంవారిస్తున్న 'మన్సాను'లలో (నగదు గ్రాంటు) ఏయే రకాలవాటిని యథాప్రకారం కొనసాగించవలెనో, ఏయే రకాలవాటిని రద్దుచేయవచ్చునో తమకు సిఫారసు చేయుటకై హైదరాబాదు ప్రభుత్వంవారు అయిదుగురు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించినట్లు ఇవాళ ఇక్కడ అధికారిత్వాలు తెలిసింది ఆ సంఘానికి ఆ వ్యక్తులు హైదరాబాదు అవ్కాఫ్ మంత్రి కే విరంగారెడ్డిగారు ఏర్పాటైనంతర్వరగా